నవతెలంగాణ

1

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

శనివారం | డిసెంబర్ 07, 2024 | www.navatelangana.com

మేకల అనిల్ కు ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ -మునుగోడు

మండల కేంద్రంలోని మేకల అనిల్ గత కొంతకాలంగా ఊపిరితిత్తుల సమస్యతో అనారోగ్యానికి గురై అవస్థలు పడుతు న్నాడు. కుటుంబానికి అండగా ఉండేందుకు విషయం తెలుసుకున్న ఆరేళ్ల సైదులు శుక్రవారం అనిల్‌ను పరమర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పూర్తితో ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న , దుబ్బ రవి, పందుల ఉదయ్ ,దుబ్బ ప్రభాకర్ , పందుల లక్ష్మణ్ , రావిరాల కుమారస్వామి , దొమ్మాటి లింగస్వామి , దుబ్బ ముత్యాలు , వనం సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-మర్రిగూడ



ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నీలకంఠం రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కొత్త రేషన్ కార్డులు,పెన్షన్లు మంజూరు చేయాలని వికలాంగులు సదరం సర్టిఫికెట్ తెచ్చుకొని పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మైల సత్తయ్య,గడగోటి వెంకటేష్,సల్వోజు రామలింగా చారి,ఆయిల్ కృష్ణయ్య,మేడిపల్లి సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.



వారం రోజుల్లో... 50 వేల ఎకరాలకు సాగునీరు

- సీఎం చేతుల మీదుగా 0.3 టీఎంసీ నీటిని విడుదల
- కోమటిరెడ్డి బ్రదర్స్‌కు పేరు వస్తుందని నిర్లక్ష్యం చేశారు
- బ్రాహ్మణ వెల్లంలకు నిధులు, అనుమతులు, టెక్నికల్ శాంక్షన్ యుద్ధ ప్రాతిపదికన మంజూరు
- నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు, మెడికల్ కళాశాలను పరిశీలించిన మంత్రులు

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వారం రోజుల్లో బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు ద్వారా 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకుగాను మిగిలిపోయిన 730 ఎకరాల భూసేకరణ కూడా పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు.. ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా



శుక్రవారం అయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నాల ప్రభాకర్ తో కలిసి నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లంల బాలెన్సింగ్ రిజర్వాయర్ ను సందర్శించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్న బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు పైలాన్ ను, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద నిర్వహించనున్న పూజా కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో మిగిలిపోయిన, పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తామని పేర్కొన్నారు.బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కలల ప్రాజెక్టు అని ,ముఖ్యంగా కరువు ప్రాంతమైన బ్రాహ్మణ వెల్లంలకు ఉదయ సముద్రం ద్వారా లక్ష ఎకరాలకు సాగు నీరు అందించే బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు గొప్ప విషయమని అన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం కోమటిరెడ్డి బ్రదర్స్ కు పేరు వస్తుందని ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని 18 సంవత్సరాల క్రితం అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ ప్రాంత పరిస్థితిని బట్టి ప్రాజెక్టును మంజూరు చేశారని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి శనివారం బ్రాహ్మణవెల్లెముల ప్రాజెక్టుకు ఉదయ సముద్రం నుండి బ్రాహ్మణ వెల్లములకు 0.3 టిఎంసి నీటిని విడుదల చేయనున్నారని తెలిపారు.

బ్రాహ్మణ వెల్లంల కు సంబంధించి నిధులు, అనుమతులు, టెక్నికల్ శాంక్షన్ అన్నింటిని యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేస్తామని, ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాగునీరు ఇస్తామని ,ఈ ప్రాంతంలో మొదటి విడుతన 50000 ఎకరాలకు సాగునీరు రావడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని ప్రాజెక్టుల పూర్తికి కంకణం కట్టుకున్నామని, ప్రత్యేకించి నల్గొండ జిల్లా ను సస్యశ్యామలం చేసే ఎస్ఎల్ బిసీ టన్నెల్ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ టర్మ్ లోనే ఎస్ఎల్ బిసీ టన్నెల్ పూర్తి చేస్తామని ,ఎస్ఎల్ బిసీ ద్వారా శ్రీశైలం డెడ్ స్టోరేజ్ నుండి కూడా నీరు తీసుకోవచ్చని,ఎస్ ఎల్ బి సి ద్వారా 3 లక్షల ఎకరాలకు పైగా ఎకరాలకు సాగునీరు అందించవచ్చని, ఇటీవల ఎస్ ఎల్ బి సి టన్నెల్లు మిషన్ కు బేరింగ్ ను అమెరికా నుండి తెప్పిస్తున్నామని, ఎస్ ఎల్ బి సి టన్నెల్ పనులు రెండువైపులా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఎస్ ఎల్ బి సి టన్నెల్ నిర్మాణం పూర్తయితే ఉదయ సముద్రానికి గ్రావిటీ ద్వారా సాగునీరు అందుతుందని ఆయన చెప్పారు. తమ హయాంలోనే ఉమ్మడి నల్గొండ జిల్లాలో మిగిలిపోయిన పెండింగ్ ప్రాజెక్టులు అన్నింటిని పూర్తిచేస్తామని మంత్రి తెలిపారు.

బ్రాహ్మణ వెల్లంల చుట్టుపక్కల 1500 ఫీట్లలో బోర్లు వేసినా చుక్క నీరు పడలేదు

- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

పూర్తి ఎడారి ప్రాంతమైన బ్రాహ్మణ వెల్లెముల చుట్టుపక్కల 1500 ఫీట్లలో బోర్లు వేసిన చుక్క నీరు పడలేదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభమైన బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు గత ప్రభుత్వ కాలంలో అసలు పట్టించుకోలేదని, ఇప్పుడు కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రాజక్ట్ పూర్తి కావడం సంతోషంగా ఉందని ,నీటిపారుదల శాఖ మంత్రి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు పూర్తి సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రాజెక్టులోకి నీరు రావడం వల్ల చుట్టుపక్కల భూముల ధరలు పెరుగుతాయని ఆయన అన్నారు. అలాగే ఎస్ఎల్బీసీ టన్నెల్ నిర్మాణం సైతం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నామని, దీంతో నల్గొండ జిల్లా మొత్తం సస్యశ్యామలం అయ్యేందుకు ఆస్కారం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ,జిల్లా ప్రాజెక్టుల సీఈ అజయ్ కుమార్, సిఈ శ్రీనివాస్ రెడ్డి, గుత్త అమిత్ రెడ్డి, ఆర్డిఓ అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మెడికల్ కళాశాల పరిశీలన.

నల్లగొండ పట్టణంలో 270 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలనునేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్న సందర్భంగా నీటిపారుదల ,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి .. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నాల ప్రభాకర్ తో కలిసి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి పరిశీలించారు.

నేడు సీఎం చేతుల మీదుగా
యాదాద్రి థర్మల్ యూనిట్ -2 ప్రారంభం

- జాతికి అంకితం చేయనున్న ప్రభుత్వం

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనులు పూర్తి కావొస్తుంది.దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఐదు విద్యుత్ కేంద్రాలను టీజెన్‌కో నిర్మిస్తుంది. ప్రస్తుతం ప్లాంట్ నిర్మాణంలో కీలకమైన ఐదు యూనిట్లలో రెండు యూనిట్ల పనులు పూర్తయ్యాయి. 2025 నాటికి మిగిలిన మూడు యూనిట్ల పనులను సైతం వందశాతంపూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు టీజెన్‌కో అధికారులు ధీమా వ్యక్తం చేశారు. యాదాద్రి థర్మల్ బొగ్గు ఆధారిత విద్యుత్‌ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం టీజెన్‌కోకు అప్పగించింది. 2015లో మాజీ సీఎం కేసీఆర్ స్వయానా శంకుస్థాపన చేయడం జరిగింది.ఇందుకోసం సుమారు 4,276 ఎకరాలను ప్రభుత్వం సేకరించింది.ఒక్కో మెగావాట్ విద్యుత్ ఉత్పత్తికి రూ.5.01కోట్లు ఖర్చు చేయాలని సుమారు రూ.30వేల కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేయడం జరిగింది.ఈ పనులను టీజెన్‌కో, బీహెచ్‌ఈఎల్ సంస్థకు అప్పగించింది. ప్లాంట్ నిర్మాణ పనులన్నింటికిబీహెచ్‌ఈఎల్ నేరుగా టెండర్ నిర్వహించింది.

ప్లాంట్ నిర్మాణంలో కీలకమైన ఐదు యూనిట్ల పనుల్లో రెండు

యూనిట్ల పనులు ఇప్పటికే పూర్తికాగా ఇటీవల డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు పనులు పూర్తయిన రెండు యూనిట్లలో సింక్రనైజేషన్ స్విచ్ ఆన్ చేశారు. పూర్తయిన యూనిట్లను పవర్‌గ్రిడ్‌కు విద్యుత్‌ను అనుసంధానం చేసే ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. అందులో భాగంగా నేడు ప్లాంట్ నుంచి విద్యుత్ ఉత్పత్తిని యూనిట్-2 ద్వారా 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభించి గ్రిడ్‌కు అనసంధానం చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. కాగా మిగతా మూడు యూనిట్ల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఒక్కో యూనిట్‌లో 800మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఒక్కో యూనిట్ బాయిలర్, ఈఎస్‌పీ పవర్ హౌస్ నిర్మిస్తున్నారు. మూడింటి పనులుఏకకాలంలో ప్రారంభమయ్యాయి. 1,3,5 యూనిట్ల పనులు ఆర్‌వీపీఆర్ సంస్థ 2,4వ యూనిట్ల పనులను కేసీపీఎల్ సంస్థచేపట్టింది. ఒక్కొక్క యూనిట్ సుమారు వంద ఎకరాల్లో విస్తరించి ఉంటుంది. ఈ యూనిట్ల వెనుక 275 మీటర్ల పొడవైన మూడుచిమ్నీలు(పొగ గొట్టాలు) ఏర్పాటయ్యాయి. ఇప్పటికే టీజెన్‌కో కృష్ణా నది టేల్‌పాండ్ నుంచి పవర్‌ప్లాంట్ వరకు పైపులైన్



పనులుప్రారంభమయ్యాయి. కాగా ఇటీవల ప్లాంట్‌లోకి బొగ్గు సరఫరా కోసం రూ.400కోట్లతో విష్ణుపురం రైల్వే స్టేషన్ నుంచి పవర్ ప్లాంట్‌వరకు సుమారు 3 కి.మీ మేరా రైల్వే ట్రాక్ నిర్మాణ పనులు పూర్తికాగా మంత్రులు ప్రారంభించారు. నిత్యం 14ర్యాక్‌లు(వ్యాగిన్ల)ద్వారా బొగ్గు రవాణా జరుగుతుంది. రోజుకు 50టన్నుల మెట్రిక్ టన్నుల బొగ్గు అవసరం ఉంటుంది. ప్లాంట్‌కింద సేకరించిన 4వేల ఎకరాల చుట్టు కాంపౌండ్ వాల్‌ను నిర్మించింది. క్యాంటీన్ కోసం శాశ్వత భవనం, వాచ్ టవర్‌ను నిర్మించిది. అదేవిధంగా ఉద్యోగుల వసతిగృహాల నిర్మాణ పనులకుసైతం వడివడిగా అడుగులు పడుతున్నాయి. సుమారు 2వేల ఎకరాల్లో గ్రీన్‌బెల్ట్(చెట్ల పెంపకం) ఏర్పాటు చేస్తున్నారు. కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఈ ప్లాంట్ వద్ద ఎఫ్‌జీడీ (ఫ్లూగ్యాస్ డీసల్ఫరేషన్) సిస్టంను వినియోగిస్తున్నారు.

6 టీఎంసీల నీటి వినియోగానికి అనుమతులు

విద్యుత్ ప్లాంట్‌కు ఏటా ఆరు టీఎంసీల నీటి వినియోగానికి కృష్ణా జల వనరుల సంఘం అనుమతి మంజూరు చేసింది. 4వేలమెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఏటా 3.5టీఎంసీ నీటి అవసరం ఉంటుందని అంచన. అడవిదేవులపల్లి సమీపంలోని టేల్‌పాండ్ ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ నుంచి నీటిని తీసుకోనున్నారు. ఇందుకు 22 కి.మీ పైపులైన్ వేసి పది లక్షల క్యూబిక్ మీటర్ల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్‌ను నిర్మించారు. ఒక్కసారి నింపితే పదిరోజుల పాటు ప్లాంట్‌కు నీటి అవసరాలు తీరుతాయి. 325 మీటర్ల పొడవు, ఒక కి.మీ వైశాల్యంతో చెరువును నిర్మించారు.

సిబ్బంది నియామకం...

యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌లో సిబ్బంది నియామకానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ జెన్‌కో ఉత్తర్వులు జారీచేసింది. పవర్‌ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎంత మంది ఉద్యోగులు అవసరమో అధ్యయనం చేసి చెప్పాలని 8 మంది ఉన్నతాధికారులతో కమిటీని నియమించింది. ఇందులో జెన్‌కో, ట్రాన్స్‌కోలకు చెందిన ఐదుగురు డైరెక్టర్లు, చీఫ్ ఇంజనీర్లు, చీఫ్ జనరల్ మేనేజర్ సభ్యులుగా ఉన్నారు. వారంలోగా నివేదిక ఇవ్వాలని వారిని జెన్‌కో ఆదేశించింది. కాగా ట్రాన్స్‌కో, జెన్‌కోలో భారీగా పదోన్నతులు ఇస్తూ ఇటీవల గత సీఎండీ రొనాల్డ్ రోస్ ఉత్తర్వులు జారీ చేశారు. అసిస్టెంట్లు ఇంజనీర్ నుంచి చీఫ్‌ఇంజనీర్ వరకు 200 మంది పదోన్నతులు పొందారు. దీని వల్ల కింది స్థాయిలో ఏర్పడిన పోస్టులకు త్వరలో నేరుగా నియామకాలు చేపట్టనున్నారని తెలుస్తుంది. త్వరలో విద్యుత్‌ఉద్యోగులకు సాధారణ బదిలీ చేయాలని నిర్ణయించారు.

త్వరలో జెన్‌కో టౌన్‌షిప్

యాదాద్రి పవర్‌ప్లాంట్‌కు అనుబంధంగా కృష్ణా, తుంగపాడు వాగు కలిసే చోట మరో టౌన్‌షిప్‌ను ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. 3,52,771.02 చదరపుమీటర్ల విస్తీర్ణంలో టౌన్‌షిప్ ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి కోసం 30 నెలల గడువును ఇవ్వడం జరిగింది. నేడు ప్రైస్‌బిడ్‌లు తెరిచి టెండర్లు ఖరారు చేయనున్నారు.

ఆకుల సోమన్న ఆశయాలను సాధించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవ తెలంగాణ- నకిరేకల్

పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేసిన కామ్రేడ్ ఆకుల సోమన్న ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కడపర్తి గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కామ్రేడ్ ఆకుల సోమన్న 13వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అంతకుముందు పట్టణంలోని నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నకిరేకల్ మున్సిపాలిటీలో ఏడు గ్రామాలను కలపడం వల్ల గ్రామాలలోని ప్రజలకు ఉపాధి హామీ పనులు లేక ఆర్థికంగా నష్టపోతారని ఇంటి పనులు నల్ల బిల్లులు ఇతర ఆర్థిక భారాలు పెరుగుతాయని భావించి మునిసిపాలిటీని రద్దు చేసేందుకు కృషి చేశారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల పట్ల ఉన్న అపారమైన గౌరవంతో ఎవరికీ ఎలాంటి ఆపద వచ్చినా వారికి అండగా ఉండి వారు ఎదుగుదలకు కృషి చేశాడని ఆయన సేవలను కొనియాడారు. కడపర్తి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేశాడన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అందరి నోట్లో నాలుకల ఉండేవారని పేర్కొన్నారు. ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ సోమన్న నిరంతరం పేద ప్రజల పక్షాన నిలబడి ఎంపీడీవో తహసిల్దార్ కార్యాలయాలలో ఎవరికి ఏ



సమస్యలున్నా వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం అందుబాటులో ఉండేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు ఆకుల భాస్కర్, కట్టంగూరు మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, నాయకులు లకపాక రాజు, ఆదిమల్ల సుధీర్, ఇటుకల సురేందర్, శాఖ కార్యదర్శి గజ్జి రామచంద్రయ్య, పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బీసీలకు రిజర్వేషన్లు పెంచాలి : లింగంగౌడ్

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్

బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ శుక్రవారం ఢిల్లీలోని వెనుకబడిన తరగతుల కమీషన్ కార్యదర్శి నీరజకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని అన్నారు. రాత్రి రాత్రే కేంద్రం అగ్రకులాలకు



పదిశాతం ఈడబ్లుఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చి బీసీల నోట్లో మట్టికొట్టిందన్నారు. బీసీ ప్రధానిగా ఉన్న బీసీలకు ఎలాంటి ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని అన్నారు. బీసీ కులాలను , కులవృత్తులను కించపరుస్తూ కొందరు మాట్లాడుతున్నారని, అందువల్ల బీసీలకు కూడా రక్షణ చట్టం తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఈడిగ శ్రీ నివాస్, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ -క్లాక్‌టవర్

మనువాదులు నిమ్న జాతులకు రక్షణ కల్పించే భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలనుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో భాస్కర్ టాకీస్ వద్ద అంబేద్కర్ విగ్రహానిని ఆయన పూలమాలలు వేసి నివాళు లర్పించి మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 76 ఏండ్లు దాటినా నేటికీ రాజ్యంగా ఫలాలు దళిత ,గిరిజన నిమ్న జాతులకు అందలేదన్నారు.ప్రభుత్వ రంగాన్ని ప్రైవేట్ శక్తులకు కారు చౌకగా అమ్మేసి రిజర్వేషన్ లేకుండా చేసిందన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్స్ కల్పించుటకు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్ నాయకులు పోలె సత్యనారాయణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.





నకిరేకల్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని నకిరేకల్ పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వేముల వీరేశం హాజరై మాట్లాడారు. మాచర్ల సైదులు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ పూజర్ల శంభయ్య, మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ , కమిషనర్ బాలయ్య, వైస్ చైర్మన్ మురారి శెట్టి కృష్ణమూర్తి , పీఏ సీ ఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గాజుల సుకన్య శ్రీనివాస్, లింగాల వెంకన్న, శివాలయం చైర్మన్ ఉప్పల రమేష్ పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ ,బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, నాయకులు పల్లె విజయ్, నడికుడి వెంకటేశ్వర్లు, రాచకొండ వెంకన్న, యానాల లింగారెడ్డి , చెరుకు వెంకటాద్రి, నోముల కేశవరాజు, కృష్ణకాంత్, వెంకటరమణ, జంగయ్య శ్రవణ్ పాల్గొన్నారు.

అదేవిధంగా రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మామిడికాయల నాగయ్య, గాద చంద్రయ్య, ఒంటిపాక నాగయ్య, యూసుఫ్, సాగర్, శేఖర్, నాగేష్ ముత్తయ్య పాల్గొన్నారు.

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా టీడీపీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి యాతాకుల అంజయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చిట్యాల : భారత రాజ్యాంగ నిర్మాతగా, దేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం డా, బి ఆర్ అంబేద్కర్ అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం), కేవీపీఎస్ ఆధ్వర్యంలో డాబిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కారించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య,పట్టణ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు, గాదె యల్లేష్, సీపీఐ(ఎం) మండల నాయకులు ఐతరాజు యాదయ్య జిట్ట స్వామి, మాజీ ఎంపీటీసీ చొప్పరి మల్లేశం, పాలమాకుల అర్జున్,రుద్రారపు మహేష్, వెంకట్ రెడ్డి,నాగిళ్ళ సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల రిలే నిరాహారదీక్షలు

నవ తెలంగాణ - నాంపల్లి



తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యాశాఖ మండల వనరుల కేంద్రంలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు శుక్రవారం మండల విద్యాధికారి కార్యాలయం వద్ద రిలే నిరాహారదీక్షలు చేపట్టి, సమ్మె నోటీసు అందజేశారు. ఈ దీక్షలకు మండల యూటీఎఫ్ అధ్యక్షులు జింకల సత్యనారాయణ ఉపాధ్యక్షులు కె కృష్ణవేణి మద్దతు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండలంలోనీ విద్యాశాఖ ఎంఆర్సి ఉద్యోగులు, సీఆర్పిలు, ఐఆర్పిలు ,పిటిఐలు, కేజీబీవీ ఉద్యోగులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం తరపున శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి బిట్టు శ్రీనివాస్ కు,కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులకు డిసెంబర్ 6,7,9 తేదీలలో జరిగే రీలే నిరాహార దీక్షలు, 10 నుండి సమ్మెకు వెళ్తున్నామని తెలియజేస్తూ సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలమండల ఎంఐఎస్ కోఆర్డినేటర్,కేజీబీవీ ఎస్ఓ టీచర్స్, కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బంది,సీసీఓ మెసెంజర్స్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్,సీఆర్పీలు,పాల్గొన్నారు.

చండూరు : స్థానిక మండల వనరుల కేంద్రం (ఎం ఆర్ సి) విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల ను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి కి రిలే సమ్మె నోటీసు సంఘ ఆధ్వర్యంలో ఇచ్చారు. శుక్రవారం సమ్మెలో లో భాగంగా రిలే నిరాహార దీక్ష మొదటి రోజు చేపట్టారు.ఈ సందర్భంగా మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల అధ్యక్షుడు సాయిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోనీ విద్యాశాఖలో పనిచేస్తున్నటువంటి ఎంఆర్సి స్టాఫ్, రవికుమార్ , కోర్డినేటర్, నాగభూషణ చారి , డాటా ఎంట్రీ ఆపరేటర్, సాయిలు ,సిఆర్పిలు, సైదులు, మహేష్, స్వామి,ఐఆర్పిలు ,పిటిఐలు మంగతాయమ్మ, జ్యోతి,వరలక్ష్మి కేజీబీవీ ఉద్యోగులు అరుణ పీజీసీర్ట , జెనిత , ఉమాదేవి పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రం లోని సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ఎంఈఓ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.ఈ దీక్ష శిబిరానికి మండల ఎంఈఓ తరి రాము హాజరై మాట్లాడుతూ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా నాయకులు దుబ్బ పరమేష్, , కస్తూర్బాగాంధీ ఎస్ఓ జ్యోత్స్న, సీ ఆర్పీలు వెంకటయ్య, శంకర్, రమ్య, బూలక్ష్మి, రమేష్, నాగార్జున, అరుణ, శోభ, ఫర్జానా, అయేషా పాల్గొన్నారు.

మునుగోడు: సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ జిల్లా ప్రచార కార్యదర్శి సందపాక నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . శుక్రవారం మండల విద్యా వనరుల కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ దీక్షకు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నరసింహ , యూటీఎఫ్ మునుగోడు మండల అధ్యక్షులు బి రాములు, ప్రధాన కార్యదర్శి పెరిక నర్సింహ సంఘీభావం తెలిపారు .ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ మండల అధ్యక్షులు ఓగోటి శంకరయ్య ,కేజీబీవీ నాయకురాలు రేణుకా సతీష్, నరసింహ, సైదులు, ఇందిరా, శైలజ, ధనలక్ష్మి, స్వాతి, భాగ్యమ్మ ధనమ్మ, గీత, రేణుక, రాజమ్మ, రమణ, దివ్య, చంద్ర మౌళి, వసంత తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల: కనీస వేతన చట్టం అమలుచేయాలనికోరుతూ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట రిలే దీక్షలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ ఈ నెల 6వ,7వ 9వ తేదీ లల్లో రిలే నిరాహార దీక్షలు, 10 వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు వెళుతున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష మండల దామరచర్ల మండల అధ్యక్షులు బంటు.వెంకటేశ్వర్లు తోపాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

త్రిపురారం: విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల ను రెగ్యులర్ చేయాలని రాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపుమేరకు శుక్రవారం మండల విద్యాధికారి రవి నాయక్ కు సమ్మె నోటీసు అందజేశారు. ఇందులో భాగంగా మొదటిరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామకృష్ణ, విజయలక్ష్మి, రాములు,బాలయ్య,జానిపాష, సలీం,నాగలీల,కలకొండ రాము, తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలి



నవతెలంగాణ-కోదాడరూరల్

యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలని అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిలివేరి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని అనంతగిరి రోడ్డులో స్కై కంప్యూటర్స్ మొబైల్స్ వరల్డ్ షాపును ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన కంప్యూటర్స్ మొబైల్స్ లాప్ టాప్స్, సీసీ కెమెరాలు, ప్రింటర్స్ అతి తక్కువ ధరలతో హైదరాబాద్ రేటుకి దొరుకుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గమనం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు అంకతి అనసూర్య, అనురాధ, యాదమ్మ, కనకయ్య, సంజయ్, వెంకటేష్ , సూర్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆటోడ్రైవర్ల బంద్ కరపత్రం విడుదల




నవతెలంగాణ-అర్వపల్లి

ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి నేడు (డిసెంబర్ 7న) జరిగే బంద్ కరపత్రంలను మండలం కేంద్రంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు నాయకులు పోలేబోయిన కిరణ్ మాట్లాడాతూలి రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్లకు ఉద్యోగ భద్రత లేదుని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి ?12,000. ఇస్తామని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించిందన్నారు. ఆటో,క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి రూ.15 వేలు ఇవ్వాలి, ఆటో అండ్ రవాణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చిన 2019 మోటారు వాహనాల చట్టాన్ని రద్దు చేయాలి. రాష్ట్రంలో ఆటో డ్రైవర్లకు ఆటో లకు, క్యాబ్‌లకు పార్కింగ్ స్థలాలు ఇవ్వాలిని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు పల్లెర్ల సోమన్న , ఉమేష్ నవీన్, ఈదుల సంతోష్, సోమనర్సయ్య, అంజయ్య ఆకి రెడ్డి రాములు, సోము సురేష్, కృష్ణ, బొర్రా రాజు, చింటు, ప్రశాంత్,సాయిని అనిల్, కోమరి అంజయ్య, సోమనర్సు పాల్గొన్నారు.

సీఎంసాబ్.. జర ఇదర్ దేఖో.. !



- అభివృద్ధికి నోచుకోని సూర్యాపేట
- నియోజకవర్గంపై చిన్న చూపు
- ఉత్తమ్ తప్ప నేటికి ఒక్క మంత్రి కూడా సూర్యాపేట వైపు కన్నెత్తి చూడని వైనం
- సమీక్షలు, సమావేశాలు నిల్
- కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలకు నిధుల వరద



నవతెలంగాణ-సూర్యాపేట

ఒకప్పుడు అభివృద్ధితో కళకళలాడిన సూర్యాపేట నియోజకవర్గం ప్రస్తుతం సంవత్సరం నుంచి కళవిహీనంగా మారింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా.. నేటికి కూడా నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి శిలాఫలకం కూడా వేయలేదంటే అతిశయోక్తి కాదేమో.. అదేవిధంగా ఇప్పటి వరకు ఇక్కడి సమస్యలు, అభివృద్ధిపై మంత్రులు కానీ జిల్లా స్థాయి అధికారులు కానీ నేటి వరకు ఎలాంటి సమీక్షలు, సమావేశాలు నిర్వహించని దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. మరి ఈ నేపథ్యంలో నేడు నల్గొండకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా సీఎంసాబ్ జర సూర్యాపేటకు దేఖో అంటూ ప్రజలు ముక్తకంఠంతో మొరపెట్టుకుంటున్నారు. ఇదిలావుండగా జిల్లాలోని కోదాడ, హుజుర్‌నగర్ నియోజకవర్గాల్లో మాత్రమే నిత్య అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నిధుల వరద పారుతోంది. సూర్యాపేట నియోజకవర్గంపై మంత్రులు, అధికారులు చిన్న చూపు చూస్తున్నారనే విమర్శలు బహిరంగంగా వ్యక్తం అవుతున్నాయి. కేవలం కోదాడ,హుజూర్ నగర్ నియోజక వర్గాలు తప్పితే మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆర్.అండ్.బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు ఇతర శాఖల మంత్రులకు సూర్యాపేట కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.బి.ఆర్.యస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికి నేటికి కూడా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా సూర్యాపేట నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి శిలాఫలకానికి నోచుకోలేదు. ఇక్కడ బిఆర్‌యస్ పార్టీ నుండి మూడవ సారి ఎమ్మెల్యేగా గెలిచిన గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాత్రం పూర్తిస్థాయిలో రాష్ట్ర రాజకీయాలపైనే ఫోకస్ పెట్టి నియోజకవర్గ అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదనే విమర్శలు నెలకొన్నాయి. రాష్ట్రంలో తమ ప్రభుత్వం లేదు కదా ఎందుకు లే అని ఆయన నియోజకవర్గం పై దృష్టి సారించడం లేదనే అపవాదు నెలకొంది. నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ఆయన రాష్ట్ర రాజకీయాల్లో బిజీబిజీగా గడుపుతున్నారు.

ఇదిలావుండగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాత్రం కోదాడ, హుజుర్‌నగర్ నియోజకవర్గాలకు మాత్రమే మంత్రి అయినట్లుగా వ్యవహరిస్తున్నారు. వాటికి అభివృద్ధి నిధులు కేటాయిస్తూ సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలను విస్మరిస్తున్నట్లు విమర్శలు నెలకొన్నాయి. ఇందుకు తగ్గట్టుగానే ఆయన ఇంతవరకు ఈ రెండు నియోజకవర్గాలకు ఎలాంటి అభివృద్ధి నిధులు కేటాయించక పోవడం గమనార్హం. కేవలం ఆయన తన భార్య ప్రాతినిధ్యం వహిస్తున్న కోదాడతో పాటు తన నియోజకవర్గమైన హుజుర్ నగర్ లకు మాత్రమే కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తున్నారు. ఇక తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాత్రం కిందమీద పడుతూ తన నియోజకవర్గానికి నిధులు కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇతర మంత్రులను కలిసి నిధులను మంజూరు చేయించుకుంటున్నారు..

తుంగతుర్తిలో కూడా ఆయన ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించని పరిస్థితి నెలకొంది. ఈయనతో పాటు జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆర్అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో పాటు ఇతర శాఖలకు చెందిన మంత్రులు ఇంతవరకు నియోజకవర్గ మొఖాన్నీ కూడా చూడక పోవడం పట్ల పలు విమర్శలు నెలకొన్నాయి. ఇదిగాక సూర్యాపేట అభివృద్ధి కోసం జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గత పార్లమెంట్ ఎన్నికలకు ముందు నియోజక వర్గానికి కేటాయించిన రూ.10.00 కోట్లలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దామోదర్ రెడ్డి పట్టణానికి మూడు కోట్ల ముప్పై లక్షలు కేటాయించగా మిగిలినవి నియోజక వర్గంలోని మండలాలకు ఆయన కేటాయించారు. ఇవి తప్పితే నేటికి ఎలాంటి నిధులు విడుదల కూడా మంజూరు కాకపోవడం గమన్హాం.

ఇప్పటి వరకు ఇక్కడ సమస్యలు, అభివృద్ధిపై మంత్రులు కానీ జిల్లా స్థాయి అధికారులు ఎలాంటి సమీక్షలు, సమావేశాలు నిర్వహించకుండా అభివృద్ధి ని అటకెక్కిస్తున్నారు. ఎంతసేపటికి జిల్లా అధికారులకు కోదాడ, హుజుర్‌నగర్‌లు మాత్రమే కనిపిస్తున్నాయి తప్ప మిగిలిన సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల గురించి పట్టించుకోవడం లేదు. ఇక ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా తాను ఎక్కడ ఉంటే అక్కడి కె జిల్లా అధికారులను పిలుపించుకొని తన రెండు నియోజకవర్గాలకు చెందిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షలు,సమావేశాలు నిర్వహిస్తున్నారు.కాగా ఈ సమీక్షలలో సూర్యాపేట,తుంగతుర్తి నియోజకవర్గాల ఊసే ఎత్తడం లేదు. కనీసం జిల్లా స్థాయి అధికారులైన వీటిపై సమీక్షలు జరుపకపోవడం అన్యాయమని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డికి 70000 మెజార్టీ నియోజకవర్గ ప్రజలు ఇచ్చారని మరి ఈ క్రమంలో ఈ నియోజకవర్గంపై ఎందుకు ఈ వివక్షత అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు స్పందించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పర్చాలని ఇక్కడి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి నివాళులు



నవతెలంగాణ-నేరేడుచర్ల

సీపీఐ(ఎం) నేరేడుచర్ల మాజీ టౌన్ కమిటీ సభ్యులు కామ్రేడ్ దొండపాటి శ్రీనివాస్ రెడ్డి ప్రథమ వర్ధంతి సభను స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయం అరిబండి భవన్లో పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి చిన్నప్పటినుండే ఎర్రజెండా సిద్ధాంతానికి ఆకర్షితులై, చదువుకునే రోజుల్లో ఎస్ఎఫ్ఐలో విద్యార్థి నాయకుడిగా పని చేశారని, తర్వాత డివైఎఫ్ఐ నాయకుడిగా చురుకైన పాత్ర నిర్వహించారని అన్నారు. తాను చనిపోయే వరకు కమ్యూనిస్టుగా ఉంటూ అనారోగ్యంతో మరణించడం పట్టణ పార్టీకి తీరని లోటన్నారు. ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకుపోయినప్పుడే నిజమైన విప్లవ జోహార్లు అర్పించిన వాళ్ళం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమ గుండ్ల నగేష్ సిపిఎం పట్టణ నాయకులు నీలా రామ్మూర్తి, కుంకు తిరుపతయ్య, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, కొండపల్లి వరలక్ష్మి, మొగిలిచర్ల రుద్రమ్మ, ఎస్ కే ఆఫీస్, సట్టు. శ్రీను ,గుర్రం ఏసు, కోదాటి సైదులు ,దొరేపల్లి వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు విప్లవ జోహార్లు అర్పించి పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ



నవతెలంగాణ-పెన్ పహాడ్

విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. మండల కేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల అందరికీ కనీస వేతనం, పే స్కేలు కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వాటికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనం స్కేలు అమలు చేయాలని, ప్రతి ఉద్యోగి జీవిత బీమా 10 లక్షలు ఆరోగ్య బీమా ఐదు లక్షల సౌకర్యం కల్పించాలని అన్నారు. విద్యాశాఖ నియామకాలలో వెయిటేజి కల్పించాలి, 61 సం.లు నిండి పదవి విరమణ చెందిన వారికి రిటైర్డ్ బెనిఫిట్ 20 లక్షలు కల్పించాలని, ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ ఉద్యోగులు షేక్ సయ్యద్, సుదర్శన్, ఉప్పలయ్య, భాగ్యలక్ష్మి, సునీత, తిరుపతమ్మ, శ్రీలక్ష్మి, సంధ్యా రాణి, సాహితీ, అమృత, జానకమ్మ పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే అక్రమ కేసులా ?

బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి

జిల్లాలో బీఆర్ఎస్ నేతల అరెస్టులు



నవతెలంగాణ-మఠంపల్లి

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై విమర్శించినా, ప్రశ్నించిన కేసులు నమోదు చేస్తున్నారని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన పార్టీ నాయకుడు మన్నెం శ్రీనివాస్ రెడ్డి పై అక్రమ కేసు పెట్టి అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఆయన బెయిల్ నుంచి విడుదలైన సందర్భంగా ఆయన పరామర్శించేందుకు వచ్చినట్లు తెలిపారు. భీమ్లా తండాకు చెందిన పాచ్య హత్య కాంగ్రెస్ పార్టీ హత్యగానే భావించాలన్నారు. ఈ సమావేశంలో మఠంపల్లి, హుజూర్నగర్ మాజీ జడ్పిటిసిలు జగన్ నాయక్, కొప్పుల సైదిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య మన్నెం శ్రీనివాస్ రెడ్డి, యాతవాకిళ్ళ మాజీ సర్పంచ్ సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు, ఎల్లావుల నాగయ్య యాదవ్, రామచంద్రయ్య పాల్గొన్నారు.

కోదాడటౌన్: కాంగ్రెస్ అరాచకాలను ప్రశ్నించినందుకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులను అక్రమ అరెస్టులు చేయడం దారుణమని బీఆర్ఎస్ కోదాడ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో నిమ్మకాయల సెంటర్ దగ్గర అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం చేసిన అనంతం పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి కోదాడ టౌన్ స్టేషన్‌కి తరలించారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ కోదాడ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, పార్టీ మహిళా నాయకురాలు పిట్టల భాగ్యమ్మ, పార్టీ నాయకులు కర్ల సుందర్ బాబు, చలిగంటి వెంకట్, జానీఆర్ట్స్, గొర్రె రాజేష్, కె.లక్ష్మణ్, షేక్ దస్తగిరి ఉన్నారు.

నేరేడుచర్ల : స్థానిక నేరేడుచర్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో బీఆర్‌యస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా హుజూర్నగర్ నియోజకవర్గ బీఆర్‌యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ తేంబెడ్కర్ 125 అడుగుల విగ్రహ ప్రాంగణానికి వెళ్లి నివాళి అర్పించడానికి వెళ్తున్న నాయకులని అరెస్ట్ చేయడం పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడం అక్రమ కేసులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పల్లెపంగ నాగరాజు, ఇంజమూరి రాజేష్, నందిపాటి గురవయ్య, నవీన్ పాల్గొన్నారు.

పెన్ పహాడ్: హైదారాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపేందుకు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్ ఆధ్వర్యంలో వెళ్తున్న నాయకులను శుక్రవారం పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ ప్రజా పాలన అంటూ ప్రశించే గొంతుకలను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో నొక్కేస్తుందని ఆరోపించారు. అరెస్టు అయిన వారిలో నాయకులు మేకల శ్రీనివాస్, దాసరి శ్రీను, యల్లంల జగన్, గోపి, రాము, వి నాగేష్ పాల్గొన్నారు.

ఉచిత బస్సుల్లో 36 లక్షల మంది మహిళల ప్రయాణం

- రాష్ట్రంలో లాభాల బాట పట్టిన ఆర్టీసీ
- త్వరలో హుజూర్‌నగర్ బస్టాండ్ అభివృద్ధి పనులు
- మంత్రి పొన్నం ప్రభాకర్
- అర్హులైన వాళ్లందరికీ మోడల్ కాలనీ ఇండ్ల పంపిణీ
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హుజూర్‌నగర్ టౌన్..



కోదాడ రూరల్..



చిలుకూరు..

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులలో ప్రతిరోజు 60లక్షల మంది ప్రయాణం చేస్తుంటే వారిలో 36లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్‌లో భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి స్థానిక కొత్త, పాత బస్టాండ్‌లను పరిశీలించారు. అదేవిధంగా స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఏడాది పాలనలో మహాలక్ష్మి పథకం ప్రారంభించిన నాటి నుండి కోటి 16లక్షల మంది మహిళలు ప్రయాణం చేయగా అందుకుగాను రూ.4వేల కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక ఆర్టీసీ అభివృద్ధికి అన్ని విధాల చర్యలు చేపట్టడంతో ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోందన్నారు. అత్యాధునిక పద్ధతుల్లో హుజూర్‌నగర్ బస్‌స్టాండ్ నిర్మాణం చేపడుతామని అన్నారు. హుజూర్‌నగర్ బస్‌స్టాండ్‌కు రోజుకు 170 బస్సులు వస్తున్నాయని మరిన్ని బస్సు సౌకర్యాలు పెంచేలా ప్రణాళికలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే బస్ స్టాండ్ నిర్మాణ పనులను ప్రారంభిస్తామని అన్నారు.

అర్హులైన వారందరికీ నివాసాలు..

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టు వద్ద నిర్మాణం పూర్తిగా వచ్చిన మోడల్ కాలనీలో అర్హులైన వారందరికీ నివాసాల కేటాయింపు జరుగుతుందని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో మోడల్ కాలనీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి 70 శాతం పనులు పూర్తి చేసినప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురై కాలనీ పనులను చేపట్టలేదన్నారు. త్వరలోనే లబ్దిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజ కవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, వైస్ చెర్మెన్ కోతి సంపత్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: కోదాడ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో మేళ్లచెరువు రోడ్డు నుండి కాపుగల్లు గ్రామంగుండా రెడ్ల కుంట గ్రామం వరకు సుమారు రూ.20 కోట్లతో నూతనంగా నిర్మించే బీటీ రోడ్డు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో కలిసి శంకు స్థాపన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఈ గ్రామంతో మూడు దశాబ్దాలగు సుదీర్ఘ రాజకీయ అనుబంధం ఉన్నదన్నారు. గ్రామానికి డబల్ రోడ్డు మంజూరు చేయడం జరిగింది అని.. దానిని క్వాలిటీ మైంటైన్ చేయాలి అన్నారు. టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎందుకలా పసలేని ఆరోపణలు చేస్తున్నారు అన్నారు. కాపుగల్లు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం అన్నారు. అనంతరం నాయకులు మంత్రులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, టిపిసిసి డెలికేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ పాండురంగారావు, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నంబూరు సూర్యం, మాజీ సర్పంచ్ తొండపు సతీష్, రవికుమార్, జగన్, రేవూరి వెంకటాచారి, సుభాష్ రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: కోదాడ హుజూర్నగర్ రెండు నియోజకవర్గాల ప్రజల కోసం పని చేస్తున్నామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి సమీపంలో ప్రభుత్వ భూమిలో రూ.300 కోట్లతో కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కాలేజీ ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు దాదాపు 2500 మంది విద్యార్థులు చదువుకోవడానికి ఆసరాగా ఉంటుందనే ఉద్దేశంతో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వారావు పొన్నం ప్రభాకర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ స్కూల్లో అన్ని కులాలకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు సమన్వయంతో చదువుకోవడానికి వీలుంటుందన్నారు. అనంతరం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ శక్తి వంచన లేకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు పిసిసి కమిటీ సభ్యులు చింతకుంట్ల లక్ష్మారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామారావు చిలుకూరు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కిత వెంకటేశ్వర్లు కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి హనుమంతరావు మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి బేతవోల్ మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య సొసైటీ చైర్మన్ బజ్జూరి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వనపర్తి రామారావు ముస్కుల వీరారెడ్డి ఎడవెల్లి పుల్లారావు కొల్లు నాగయ్య అలస కాని వెంకటయ్య ఎస్కే సొందుమియా పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-మఠంపల్లి

విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం రఘునాథపాలెంలో చోటు చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా, అచ్చంపేట మండలం, మాదిపాడు గ్రామానికి చెందిన దేశినేని రామారావు(45) నక్కగూడెం నుండి కృష్ణాపురం వరకు కేబుల్ లేని కాంట్రాక్ట్ తీసుకొని పనులు పనులు చేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు తెలిపారు.

సీనియర్ మహిళల కబడ్డీ టోర్నమెంట్‌కు మండలవాసి ఎంపిక



నవతెలంగాణ-చింతలపాలెం

ఈనెల 7 నుండి10 తారీకున హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగు 71వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ టోర్నమెంట్ కు మండల క్రీడాకారిణి పరిమి నాగజ్యోతి ఎంపికైనట్టు జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి. విలేకరులతో ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలపాలెం మండల కేంద్రం చెందిన పరిమి నాగజ్యోతి జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ లో కోచింగ్ తీసుకొని రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపిక అవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలిపి, నాగజ్యోతి ని అభినందించారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



తుంగతుర్తిలో..

ఎమ్మెల్యే మందుల సామేలు

జిల్లాలో వాడవాడలా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు

నవతెలంగాణ-తుంగతుర్తి

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,రాజ్యాంగ నిర్మాత,విశ్వవిజ్ఞాని,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దేశానికి దశ,దిశ చూపిన మహానుభావుడని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. భారత తొలి న్యాయశాఖ మంత్రిగా దేశానికి ఎనలేని సేవలు చేశారని, బడుగు బలహీన వర్గాలకు బీసీ, మైనార్టీలకు, ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. మహిళలకు ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ గారికే దక్కుతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఆర్థిక అసమానతలను తొలగించేందుకు ఎస్సీ ఎస్టీ వెనుకబడిన వర్గాలకు న్యాయం చేసేందుకు రాజ్యాంగంలో హక్కులు కల్పించారని అన్నారు. స్వేచ్ఛ సమానత్వం కోసం తుదిశ్వాస వరకు పనిచేశారని గుర్తు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటరానితనం కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేసి, కోట్లమంది జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు,మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు,నల్లు రామచంద్రారెడ్డి,అనిల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానాన్ని ప్రపంచానికి చాటిన మేథావి: గాదరి కిషోర్ కుమార్

జ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అంబేద్కర్ అని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య,జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, రవికుమార్ పాల్గొన్నారు.



తుంగతుర్తిలో..

అర్వపల్లి: అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో శుక్రవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపల్లి మధుకర్ రెడ్డి, కోరపిడత అవిలయ్య, బైరబోయిన మహారాజు దాసరి సోమయ్య బైరబోయిన సైదులు దర్శన కృష్ణమూర్తి తాటిపాముల జలంధర్, కుంభం యాగయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. జాజి రెడ్డిగూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో రిటైర్డ్ వార్డెన్ చింత నర్సయ్య మాజీ ఎంపీటీసీ కుంభం మదన్ మోహన్, కోమిరెల్లి, కుంభం సత్తయ్య, బింగి కృష్ణ మూర్తి, సోముల నరేష్, బాబురావు, యాదగిరి, లింగయ్య, వెంకన్న,



అర్వపల్లి..

గండమల్ల యల్లయ్య, నాగరాజు,సుదర్శన్, మురళి, సత్యనారాయణ, బాలమణి పాల్గొన్నారు.

హుజూర్ నగర్ టౌన్: అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి కోరారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుల దుగ్గి బ్రహ్మం,మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, పట్టణ నాయకులు తుమ్మకొమ్మ యోన, రేపాకుల మురళి, జిఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పాశం వెంకటనారాయణ, ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, తురక వీరయ్య, శీలం వెంకన్న, దుగ్గి వేణు, ఉప్పతల గోవిందు, సూర్య పెళ్ళి ఝాన్సీ, వఝ్లానపు నరసింహ పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ టౌన్..

సూర్యాపేట: అంబేద్కర్ దేశానికి చేసిన సేవల స్పూర్తితో పేదలకు వైద్యసేవలు అందించడం అభినందనీయమని టీఎస్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్యామ్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపిలు అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా లావణ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌వారి సహకారంతో కెవిపిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక 17వ వార్డు చింతలచెరువులో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వారు మాట్లాడారు. అంబేద్కర్ గొప్ప మానవతావాదిగా ఈ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కృషి చేశారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ల మూలంగా పేదలు ఉన్నతమైన చదువులు చదువుకొని ఉన్నత స్థితిలోకి రావాలని కోరారు. ఈ వైద్య



సూర్యాపేట..

శిబిరం సందర్భంగా పేదలకు సంవత్సరం పాటు ఓపి ఫీజు లేకుండా ఉచితంగా వైద్యం అందిస్తామని తెలిపారు. అంతేకాకుండా వైద్య చికిత్స అవసరమైన వారికి వైద్య పరీక్షలు, ట్రీట్మెంట్లలో రాయితీలు కల్పిస్తామని ఈ సేవలు అన్ని వర్గాల ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు బట్టు గోపి, పడిదల జానకిరామ్, పాస్టర్ ఐజాక్, చింతలచెరువు కాలనీవాసులు మెరుగు మదన్,వేల్పుల నవీన్, వేల్పుల ప్రవీణ్,వేల్పుల ప్రభాకర్,వేల్పుల దేవయ్య, వల్దాస్ పాండు,కనుకు లింగయ్య అడ్వకేట్ లింగయ్య ,మరియమ్మ వెంకటమ్మ,పాపమ్మ, రాములమ్మ మెరుగు బిక్షం లావణ్య హాస్పిటల్స్ సిబ్బంది చందు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం, ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట శుక్రవారం, పోతరాజు సత్యనారాయణ కుమార్తె వివాహ వేడుకలో మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్‌గౌడ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, తన సొంత నిధులతో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి నసీరుద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్యప్రకాష్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ యాకోబ్, మాజీ వార్డు సభ్యులు ఎండి ఉస్మాన్, గజం యాదగిరి, గొట్టిపర్తి బాలరాజు, తోటకూరి యాకయ్య, సిలివేరు చిన్న మల్లయ్య, కోల వెంకటేష్, కోల కృష్ణ, గజం వెంకటేష్, శ్యామల, శ్రీను, కళ్లెం బాబురావు, వల్లాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



నమాత్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన డీడబ్ల్యూడీఓ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో గల అంగన్వాడీకేంద్రాన్ని డీడబ్ల్యూడీఓ నర్సింహారావు, సీడీపీఓ శైలజతో కలిసి, సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీకేంద్రంలో విద్యార్థులకు అందిస్తున్న పోషకాహార మెనూను పరిశీలించారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు యూని ఫామ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుధా రమణ, ఏడబ్ల్యూడీటీఎస్ పద్మ ,సూపర్‌వైజరు ఉమా పాల్గొన్నారు.



భూమండ్ల ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించిన క్యామమల్లేశ్

నవతెలంగాణ-మోటకొండూరు

మండలరైతు సమన్వయ సమితిచైర్మెన్ భూమండ్ల ఐలయ్య తల్లి ఎట్టమ్మ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి క్యామమల్లేశ్, ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

వడపర్తిలో మంచినీటి కొరతను నివారించాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో భూగర్భ జలాలు తగ్గిపోయి ఏర్పడిన మంచినీటి కొరతను నివారించేందుకు ప్రభుత్వం కొండపోచమ్మ రిజర్వాయర్ ద్వారా తుర్కపల్లి మీదుగా వడపర్తి వాగు చెరువును నింపి ప్రజల ఇబ్బందులను వెంటనే పరిష్కారం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని వడపర్తి గ్రామంలో సిపిఎం జిల్లా మహాసభల జయప్రదం కోరుతూ ఇంటింటా సీపీఐ(ఎం) ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో భూగర్భ జలాలు తగ్గిపోవడంతో తాగు నీరందక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. మూడు నుండి 5 రోజులకొకసారి మంచినీరందుతుందన్నారు. గ్రామంలోని ప్రజలు నీటి కొరతను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి అవకాశం ఉన్నా ప్రభుత్వం,పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. వెంటనే కొండపోచమ్మ ప్రాజెక్టు ద్వారా వడపర్తి వాగు చెరువులోకి నీరును నింపడం వల్ల వడపర్తి గ్రామ ప్రజల సమస్యతో పాటు మండల పరిధిలోని 12 గ్రామాల ప్రజలకు తాగు, సాగు నీరందే అవకాశం ఉందన్నారు. పార్టీ జిల్లా మహాసభల సందర్భంగా ఈనెల 15న చౌటుప్పల్‌లో జరిగే భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు,కార్మికులు,వ్యవసాయ కూలీలు వివిధ తరగతులకు చెందిన వృత్తిదారులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య,నాయకులు ఎలిమినేటి రామకృష్ణారెడ్డి, ఎస్‌కె గోరేమియా,జూపెల్లి రవి,ఉడుతనర్సింహ, ముడుగుల రాంచందర్, నల్లరాములు,బిచ్చాలసురేష్, మేడబోయినవెంకటేష్, తుమ్మలనర్సింహారెడ్డి పాల్గొన్నారు.



హర్యానా గవర్నర్ దత్తాత్రేయకు శ్రీకృష్ణ కంచు విగ్రహం బహూకరణ

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

హర్యానా రాజ్‌భవన్‌లో గవర్నర్ బండారు దత్తాత్రేయకు ధర్మారెడ్డిగూడెం వాసులు హర్యానా సంప్రదాయం ప్రకారం శ్రీకృష్ణ కంచు విగ్రహాన్ని బహూకరించారు. శాలువాతో సన్మానం చేశారు. ధర్మారెడ్డిగూడెం గ్రామం రావాలని ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డే ఉపేందర్, చిర శ్రీకాంత్, గ్యాదరి సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా కృషి చేయాలి

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-అడ్డగూడూర్

మండల కేంద్రంలో సామాజిక అసమానతల నిర్మూలనకు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేయడమే కాకుండా, అన్ని వర్గాల ప్రజల ఆత్మగౌరవం, సమానత్వం, స్వేచ్ఛ స్వాతంత్రం జీవించాలనే ఆలోచనతో రాజ్యాంగాన్ని రూపొందించాడని ఎమ్మెల్యే మందులసామేలు అన్నారు. మండలకేంద్రంలోని అంబేద్కర్‌చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, పీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నిమ్మనగొట్టి జోజి, రిటైర్డ్ టీచర్ కూరాకుల యాదగిరి, మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, గూడెపు పాండు, బైలికివెంకన్న సుక్క యాదగిరి, మందుల వెంకటేష్, మట్టిపల్లి గంగయ్య , యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల పవన్, డప్పు వెంకన్న , జలంధర్, బాలెంల మల్లేష్, బాలేంల సురేష్, జనార్ధన్, జీవన్ పాల్గొన్నారు.



పొరపాట్లు లేకుండా సవరించాలి

నవతెలంగాణ-బీబీనగర్

ఇంటింటి కుటుంబ సర్వేలో నమోదు చేసిన కుటుంబాలలో వార్డుల వారీగా ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకొని సవరించాలని కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం బీబీనగర్ మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి నమోదు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ వార్డుల వారి సవరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

నవతెలంగాణ-భువనగిరి

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా మనువాదుల నుండి, మతోన్మాదుల నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని తెలంగాణ వ్యవసాయకార్మికసంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొల్లు యాదగిరి, కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సుందరయ్యభవన్, భువనగిరిలో డాక్టర్ బీఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 ఏండ్లు దాటినా నేటికీ రాజ్యాంగఫలాలు దళిత, గిరిజన , పేదలకు సరిగా అందడం లేదన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగాన్ని ప్రయివేట్‌శక్తులకు కారుచౌకగా అమ్మేసి రిజర్వేషన్ లేకుండా చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రయివేట్‌రంగంలో రిజర్వేషన్స్ కల్పించాలని,దానికోసం అన్ని వర్గాల ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో బీజేపీపాలనలో దళితులపైన దాడులు,లైంగికదాడులు పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లల పెంటయ్య, గంగాదేవి సైదులు, జిల్లా సహాయ కార్యదర్శులు సిర్పంగిస్వామి, గుంటోజి శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.



భువనగిరిలో..

కులాంతర, మతాంతర వివాహాల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

తెలంగాణలో కులదురహంకార హత్యలు నిరంతరం కొనసాగుతున్నాయని, వీటిని ఆపడంలో పాలకపక్షాలు విఫలమవుతున్నాయని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ విమర్శించారు. ఆ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్‌చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లాపురం వెంకటేష్,నిలిగొండ కిషోర్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు, మరియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లావుడియా రాజు, చింతల శివ పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో..

మోటకొండూరు: మండలకేంద్రంలో ఉన్న జిల్లాఉన్నత పాఠశాలలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటంపై పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం కలకోటి రాజగోపాల్,బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆచంట భాగ్య శ్రీ, గండమల్లవిశ్వరూపం, అండాలు, రాజశేఖర్‌రెడ్డి,సుధారాణి, శ్రీలత, రమేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్

భువనగిరికలెక్టరేట్ : భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో భరత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని బీఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గంజి సందీప్, పండుగ కిరణ్, ఎస్‌కె.యాకూబ్, ఎస్.కె హైమద్, ఉడుత రాజు, ఎడ్ల వెంకటేష్, పల్లెపాటి హరిశంకర్, పల్లెపాటి స్వామి, పల్లెపాటి బాలరాజ్, రాంపల్లి సుధాకర్ పాల్గొన్నారు.

నివాళులర్పించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రేఖ బాబురావు

భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మార్కెట్ కమిటీ చైర్మెన్ రేఖ బాబురావు, గ్రంథాలయ చైర్మెన్ అవేజ్ చిస్తి , మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిట్టలరజిత, మండల జనరల్ సెక్రెటరీ ఎడ్లశ్రీనివాస్, ముత్తిరెడ్డిగూడెంమాజీ ఎంపీటీసీ రాంపల్లికృష్ణ, స్వాతి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ కొండమడుగుఅశోక్, గుంతకండ్ల సురేష్ పాల్గొన్నారు.



ఆలేరులో..

సంస్థాన్‌నారాయణపురం : మండలకేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. స్థానిక చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కట్ట గాలిబ్,ఉపాధ్యక్షులు ధరణి సాయిలు,గౌరవ అధ్యక్షులు గుండుమల్ల మల్లేష్,కోశాధికారి గుండమల్ల రమేష్, యువజన సంఘం అధ్యక్షులు గుండమల్ల సతీష్‌కుమార్, నాయకులు బల్లెం రామస్వామి,మందుగుల బాలకృష్ణ,మహేశ్వరం స్వామి,కట్ట కృష్ణ,ఈసం కిషన్ ,మహేశ్వరంవిగ్నేశ్వర్, కట్టనర్సింగ్‌రావు, మందుగుల దానయ్య, వీనంయాదగిరి,గుండమల్లలింగస్వామి,కట్టబౌరేష్,గుండమల్ల కృష్ణ,ఈసంసైదులు,మందుగుల సాయి కిరణ్,ఏము గాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

రాజపేట: మండలకేంద్రంలో రాపేట అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కూతురు లింగం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కూతురు లింగం, ఉపాధ్యక్షులు కొత్త కనకయ్య మాజీ అధ్యక్షులు చింతలకోటయ్య చింతల దాసు మాజీ ఎంపీటీసీ ఎర్ర గోకుల కృష్ణ, అఖిలపక్ష నాయకులు ఎర్ర గోకుల జశ్వంత్, గౌటి లక్ష్మణ్, నెమల కేదారి సభ్యులు చింతల కృష్ణ , గుబ్బం.పాండు,ఎర్ర గోకుల వినోద్, శ్రీరాముల ప్రశాంత్, కొత్త సదానందం ,చింతల సత్యం ,గొల్లపల్లి శీను, గౌడ నాగరాజు, డప్పు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: మండలకేంద్రంలో అంబేద్కర్‌విగ్రహానికి ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే, చిన్న రాష్ట్రాల ఏర్పాటు జరిగిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే విధంగా దేశ పౌరులంతా కంకణబద్ధులై పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఆలేరు మున్సిపల్ చేర్మెన్వస్పరి శంకరయ్య,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులుపుట్ట మల్లేష్, కౌన్సిలర్ బెతి రాములు, చింతకింది మురళి,ఆడెపు బాలస్వామి, మొర్తలరమణారెడ్డి, పాసికంటి శ్రీనివాస్, పత్తివెంకటేష్,దయ్యాలసంపత్ పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేద్కర్ కృషితోనే రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయని మండలంలోని కొలనుపాక గ్రామంలో పలువురు మాట్లాడుతూ చెప్పారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని కొలనుపాకలో మహనీయుని విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గడ్డం నాగరాజు, తుంగకుమార్, బల్లెపుసంపత్,కుమారుకాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండరాజు వెంకటేశ్వరరాజు, మాజీ సర్పంచ్ మోత్కూర్ ఐలయ్య ,మామిడాల సోమయ్య, గాదే సోమిరెడ్డి, డాక్టర్ బైరి రమేష్, మామిడాల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్, మండల, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహ, నాయకులు ఎమ్ఎ.ఖయ్యుమ్, నల్లనర్సింహ, ఊదరి అచ్చయ్య, నర్సింహ, శ్రీనివాస్, రాచకొండ భార్గవ్, పెద్దగోని రమేశ్‌గౌడ్, తీగుళ్ల చంద్రయ్య, గోపాల్, తొర్పునూరి లింగస్వామి, బండమీది ఎల్లయ్య, కంచరకుంట్ల రాంరెడ్డి, బద్రి లింగయ్య పాల్గొన్నారు.

న్యాయవాద రక్షణచట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

- ఐలూ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

దేశవ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని, వెంటనే దాడులను అరికట్టాలంటే న్యాయవాద రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలూ) జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం భువనగిరిలో నిర్వహి ంచిన సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యాయవాదులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించే విధంగా కఠినచట్టాలను తీసుకురావాలని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కొత్తగా ఏర్పాటైన కోర్టులలో ఈ కోర్టుయాప్‌ను ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న ఆఫీసర్ నియమించాలని కోరారు. కొత్తగా న్యాయవాద వృత్తిలో వచ్చిన జూనియర్ న్యాయవాదులకు చేసుకున్న న్యాయ వాదులకు రూ.5000 స్టైఫండ్ ఇవ్వాలని,2019 తర్వాత తెలంగాణ బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్న న్యాయవాదులకు హెల్త్‌కార్డులు లేవని 2019 న్యాయవాదుల అందరికీ హెల్త్‌కార్డులు ఇవ్వాలని కోరారు. మహిళా న్యాయవాదులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐలూజిల్లా సహాయ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, సీనియర్ న్యాయవాది బొమ్మ వెంకటేష్, కోశాధికారి బొడ్డుకిషన్, యాదాసు యాదయ్య, ముద్దసాని చంద్రశేఖర్‌రెడ్డి, నరహరి పాల్గొన్నారు.

దివీస్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని గొల్నేపల్లి, నెమిలకాల్వ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలలోని 102 మంది విద్యార్థులకు శుక్రవారం చౌటుప్పల్‌లోని దివీస్ ల్యాబరేటరీ వారి సౌజన్యంతో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ, జ్యోతి, పంచాయతీ కార్యదర్శి శ్రీను, దివీస్ ప్రతినిధులు సాయి కృష్ణ, వంశీకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.



స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

తన చిన్ననాటి నుండి కలిసి చదువుకున్న టెన్త్ క్లాస్ స్నేహితుడు పులగం శివాజీ కుమారుడు మృతి చెందాడు అకాల మరణానికి చింతిస్తూ ఆ కుటుంబాన్ని రఘునాథపురం గ్రామానికి చెందిన లోక పాండు శుక్రవారం ప్రగాఢ సంతాపం తెలపడంతో పాటు ఆర్థికసాయంగా రూ.25వేలను అందజేశారు.

రాములు మృతి ప్రజా ఉద్యమానికి తీరని లోటు

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మాజీ ఎంపీపీ,సీపీఐ(ఎం)సీనియర్ నాయకులు కాటం రాములు అకాల మృతి ప్రజా ఉద్యమానికి తీరనిలోటని ఆ ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి అన్నారు. మండలంలోని సర్వేలు గ్రామంలో శుక్రవారం ఆయన కాటంరాముల మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. 1995లో ఎంపీపీగా ఎన్నికైన కాటం రాములు ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొన్నా రన్నారు. ఎంపీపీగా పార్టీ నియమనిబంధనలతో ఉంటూనే పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. పభుత్వ పథకాలను పేద ప్రజలకు అందించడంలో శక్తి వంచన లేకుండా పని చేశారన్నారు. ముఖ్యంగా బీసీ యాదవ సామాజిక వర్గానికి ప్రభుత్వపథకాలను అందిం చడంలో అత్యంత కృషి చేశారన్నారు. 1999 నుంచి 2000 ఆయన ఎంపీపీగా ఉన్న కాలంలో నక్సలైట్ల నిర్బంధాలను ఎదుర్కొంటూ పని చేశారన్నారు. అంతకుముందు ఆయన అకాల మృతి పట్ల సంతాపం ప్రకటించి కుటుంబానికి సానుభూతి తెలిపారు. పలువురు సీపీఐ(ఎం) నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గొర్లకాపర్ల సంఘం నాయకులు, జనిగల యాదయ్య, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గుండుశివయ్య, మండల నాయకులు జనిగల నర్సింహ పాల్గొన్నారు.



మాసాయిపేట విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

ఉమ్మడి నల్గొండ జిల్లా 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్‌లో నిర్వహించిన 17 ఏండ్లలోపు విభాగంలో క్రికెట్ ఆటలో సెలక్షన్స్, పోటీలు నిర్వహించారు. ఇందులో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల మాసాయిపేట విద్యార్థులు కోల సాయికృష్ణ, బోదాస్ గణేష్ పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో వీరు పాల్గొంటారు. ఇరువురు విద్యార్థులు ఆల్ రౌండ్ ప్రతిభ కనబరిచి ఎంపికై నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎం.మల్లికార్జున్, వ్యాయామ ఉపాధ్యాయులు టి.చంద్రశేఖర్, ఉపాధ్యాయ బృందము వీరిని అభినందించారు రాష్ట్రస్థాయిలో కూడా మెరుగైన ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.



గ్రూప్ -2 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

టీజీపీఎస్సీ గ్రూప్ -2 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హనుమంత రావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ మీటింగ్‌హాల్‌లో టీజీపీఎస్సీ గ్రూప్-2 పరీక్ష నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సజావుగా, ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు కూడా సూచనలు చేశారు. పోలీస్, మెడికల్ అండ్ హెల్త్, ఆర్టీసీ, ట్రెజరీ, విద్యా సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఏసీపీ రవికిరణ్‌రెడ్డి, జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి సాయికృష్ణ, రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ బాలాజీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



మార్కెట్ డైరెక్టర్ సమీర్‌కు సన్మానం

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని డ్రైవర్స్ కాలనీకి చెందిన మహమ్మద్ సమీరుద్దీన్ మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. శుక్రవారం ఆయనకు ముస్లిం మైనార్టీలు మజిద్-ఎ-నూర్ కమిటీ అధ్యక్షులు ఎండీ ఇబ్రహీం, ప్రభు త్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎండీ.మునీరుద్దీన్, ఖలీల్, అమీర్, అబ్బాస్, జానీపాషా, సలాం, బాబు, హనీఫ్, అలీముద్దీన్, సలీం, ఇస్మాయిల్, సబీల్, యూనుస్, హమేద్ పాషా పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఆలేరు విద్యార్థులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనెల ఒకటి తేదీన స్థానిక ఫ్రెండ్స్ ఆవరణలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన , జిల్లాస్థాయి మహిళా కబడ్డీ సెలక్షన్స్‌లో ఆలేరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు కటకం భార్గవి, పేరుమల్ల రేచల్ 8వ తరగతి. జిల్లా జట్టుకు ఎంపిక య్యారు. వీరు ఈనెల 7 నుండి 10 వరకు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరుగు రాష్ట్ర కబడ్డీ క్రీడా పోటీలలో పాల్గొంటారు. ఎన్నికైన విద్యార్థులను ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు దాసరి మంజుల, పీడీ పూల నాగయ్య, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



విద్య ద్వారానే సమాజంలో మార్పు

నవతెలంగాణ-రామన్నపేట

విద్య ద్వారానే సమాజంలో విజ్ఞానవంతమైన మార్పులు వస్తాయని లయన్స్ క్లబ్ జిల్లా చైర్‌పర్సన్ యూత్ ఎంపవర్మెంట్ ట్రైనర్ రేపాల్ మదన్మోహన్ అన్నారు. మండలంలోని కక్కిరేణి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్పోర్ట్స్ కిట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ద్వారా సమాజ మార్పు కోసం కృషి చేయాలని సేవాభావం కలిగి ఉండడం ద్వారా మార్పు సాధ్యమని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ క్లబ్ చైర్‌పర్సన్ ఆమంచి రాజలింగం, జోన్ చైర్‌పర్సన్ సిరిగిరి రెడ్డి సంజీవరెడ్డి, రామన్నపేట క్లబ్ అధ్యక్షులు గుర్రం ఇంద్రసేనారెడ్డి, కార్యదర్శి బొయ గాలయ్య, ట్రెజరీ పనకంటి భాస్కరరావు, గుత్తా నరసింహారెడ్డి, బొడ్డు శంకరయ్య, బొడ్డు సురేందర్రావు, పాఠశాల ఉపాధ్యాయులు హనుమంతు, భద్రయ్య, శ్రీనివాసరావు, శేఖర్‌రెడ్డి, రమేష్, రాజన్‌బాబు, జ్యోతి, సామాజిక కార్యకర్త వేముల సైదులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఈనెల 15,16,17వ తేదీలలో జరిగే సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాసచారి కోరారు. శుక్రవారం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహాసభలకు కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కొత్త పెన్షన్లు రావడంలేదని వృద్ధులు వికలాంగులు,రేషన్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నామని పేదలు సీపీఐ(ఎం) బృందానికి తెలిపారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రాచకొండ కృష్ణ, నాయకులు దోనూరు బుచ్చిరెడ్డి,మాజీ సర్పంచ్ చెరుకుపల్లి నరసింహ,శాఖ కార్యదర్శి ఉడుత గాలయ్య,గణం సత్తయ్య,దోనూరు లక్ష్మారెడ్డి,ఆర్.గాలయ్య,చెరుకుపల్లి బజారు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌పీఆర్డీ మహాధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 10న హైదరాబాద్ ఇంద్రపార్క్‌లో ఎన్‌పీఆర్డీ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ కోరారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మండలవ్యాప్తంగా వికలాంగులు అధిక సంఖ్యలో ఈ మహా ధర్నాకు తరలివెళ్లాలని కోరారు. ధర్నాకు అన్ని పార్టీల రాష్ట్ర నాయకులు, సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమినేని వీరభద్రం,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేటీఆర్, మిగతా రాష్ట్ర పార్టీ ల నాయకులు హాజరుకానున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల అధ్యక్షులు బాలుగురి అంజయ్య, మండల కార్యదర్శి గిరాకల లింగస్వామి, నాగు నర్సింహ, పిట్ట శ్రీనివాస్‌రెడ్డి, పున్న శ్రీధర్, నిమ్మలశ్రీను, కన్నబోయిన మంగమ్మ, శ్రీను, శ్రీపాధఅంజయ్యచారి, బి.యాదయ్య, గంట్ల రాములరెడ్డి, జెడల్లా లక్ష్మాన్, తిరుమలరెడ్డి పాల్గొన్నారు.

ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకునే ఆపద్బాంధవుడు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని కొంపెల్లి మాజీ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్ అన్నారు . శుక్రవారం కొంపెల్లి గ్రామానికి గుదే వెంకటేశ్వర్లు కు ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన 27 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితునికి అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా ఉండేందుకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తమ సొంత ఆర్థిక సహాయాన్ని అందించడమే కాకుండా , ప్రభుత్వ నుండి వచ్చే ప్రతి పథకాన్ని లబ్ధిదారులకు అందించాలన్నదే ఎమ్మెల్యే లక్ష్యమన్నారు . ఈ కార్యక్రమంలో మక్కెన అప్పారావు , వడ్లమూడి హనుమయ్య ,పీఎసిఎస్ డైరెక్టర్ మాదరగొని యాదయ్య , కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దాం యాదయ్య , ఎర్రం శీను తదితరులు ఉన్నారు.



నూతన వధూవరులకు ఆశీర్వాదం, ఆర్థికసాయం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట శుక్రవారం, చల్లూరు నాగరాజు అంబికా వివాహానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య హాజరై ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కళ్లెం విజయ జహంగీర్‌గౌడ్ పాల్గొని తన సొంత నిధులతో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి నసీరుద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ యాకూబ్, మాజీ వార్డు సభ్యులు ఎండి ఉస్మాన్, కానుగంటి శేఖర్‌రెడ్డి, గజం లక్ష్మీనారాయణ, గొట్టిపర్తి బాలరాజు, రంగ ఆంజనేయులు, బేతల రాజశేఖర్, వాకిటి రాజు, సుంచు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



నేడు నల్లగొండకు సీఎం రాక

- బ్రాహ్మణవెల్లెంలలో ఉదయ సముద్రం ప్రాజెక్టు ప్రారంభం
- నల్లగొండలో మెడికల్ కళాశాల
- దామరచర్లలో.థర్మల్ విద్యుత్ జాతి కి అంకితం
- భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు
- భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ శరత్ చంద్రపవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన ఏడాదిపాలన సంబరాలు భాగంగా నల్లగొండ జిల్లాలో నార్కట్‌పల్లి మండలంలోబ్రాహ్మణ వెల్లములలో ఉదయ సముద్రం ప్రాజెక్టు ప్రారంభం నల్లగొండలో మెడికల్ కళాశాల..దామరచర్లలో.థర్మల్ విద్యుత్ జాతి కి అంకితం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా జరగనున్నాయి. నల్లగొండ జిల్లాకు మధ్యాహ్నం రెండు గంటలకు బ్రాహ్మణ వెల్లంల ఉద్దేశం ప్రాజెక్ట్ ప్రారంభం, మూడు గంటల 15 నిమిషాలకు దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో థర్మం విద్యుత్ కేంద్రం జాతి కి చేయనున్నారు . నల్లగొండలో మెడికల్ కళాశాల , గంధ వారి గూడెంలో భారీ బహిరంగ సభ లో పాల్గొని ప్రసంగిస్తారు.

భారీ పోలీసు బందోబస్తు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా నార్కట్‌పల్లి మండలం బ్రమ్మణవెళ్ళంలా ప్రాజెక్ట్, మెడికల్ కళాశాల ప్రారంభ కార్యక్రమం , హెలిప్యాడ్, సభా ప్రాంగణం,దామరచర్ల థర్మల్ విద్యుత్ పరిశీలించి అవాంచనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి. ఎస్పి శరత్ చంద్ర పవార్ .తెలిపారు. సి.యం పర్యటనలో భాగంగా బందోబస్తుగా ఐ.జి,డి.ఐ.జి, ఐదుగురు ఎస్పీలు,10 మంది అడిషనల్ ఎస్పీలు,25 మంది డీఎస్పీలు,75 మంది సిఐలు 170 మంది యస్.ఐలు సిబ్బంది 2500 మందితో పటిష్ట బందోబస్తు, భద్రతా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మెడికల్ కళాశాల ప్రారంభ అనంతరం పబ్లిక్ మీటింగ్ కి వచ్చే ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ మార్గదర్శకాలు, పార్కింగ్ స్థలాలు, విఐపి లు వచ్చే మార్గాలు, ప్రవేశ మార్గాలు,ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రత్యేక ప్రాంతాలు గుర్తింపు అనుగుణంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.అనంతరం బందోబస్తుకు వచ్చిన సిబ్బందికి పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్‌జాం కాకుండా చూడాలని తెలిపారు. సభ పూర్తి అయ్యేవరకు పటిష్టభద్రత కల్పించాలని ఆదేశించారు.

రాజ్యాంగాన్ని కాపాడడమే అంబేద్కర్‌కు ఘన నివాళి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్



భారత రాజ్యాంగాన్ని కాపాడమే అంబేద్కర్ కు ఘనమైన నివాళి అర్పించినట్లని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని నకిరేకల్, కడపర్తి గ్రామాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులపై అనేక అవమానాలు, వివక్షతలు, అగ్రకుల అహంకార దాడులు నేటికీ కొనసాగుతున్నాయన్నారు.దేశంలో మోడీ అనుసరిస్తున్న విధానాలు ఇందుకు అద్దం పట్టే విధంగా కనిపిస్తున్నాయన్నారు. మనువాదుల వల్ల నిమ్న జాతుల కు కల్పించే రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎర్రజెండా నిర్వహించే పోరాటాలలో ప్రజలు అండగా ఉండాలని కోరారు సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ దళితుల చట్టాల రక్షణకు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కమ్యూనిస్టులు హక్కుల పరిరక్షణ కోసం పోరాటాలకు ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమం లో కెవిపిస్ జిల్లా ఉపాధ్యక్షులు వంటేపాక కృష్ణ, నాయకులు పెంజర్ల సైదులు, చిలిముల రామస్వామి, లకపాక రాజు, ఆదిమల్ల సుధీర్, చెన్నబోయిన నాగమణి, బహు రోజు ఇందిరా, పన్నాల శశికళ, గురిజా స్వరూప, గింజల లక్ష్మి, ఒంటెపాక జమదగ్ని పాల్గొన్నారు.

విద్యుత్ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

- వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేశ్

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న విద్యుత్ వినియోగదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం భువనగిరి జిల్లాకేంద్రంలోని డివిజనల్ ఇంజనీర్ ఆఫ్ ఎలక్ట్రికల్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (ప్రత్యేక కోర్టు) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ మాట్లాడుతూ భువనగిరి డీఈ కార్యాలయంలో ఫ్యూజ్ ఆఫ్ కాల్ రిజిష్టర్‌ను విద్యుత్ వినియోగదారులకు అందుబాటులోకి తేవాలని కోరారు. వినియోగదారుల సేవా కేంద్రం(సీ ఎస్ సీ)లో సేవల వివరాలను, గృహ అవసరాలకు (డొమెస్టిక్), వ్యాపారం (కమర్షియల్), వ్యవసాయ (అగ్రికల్చర్) అవసరాలకు కావలసిన మీటర్లకు డీడీ అమౌంట్, డీడీ ఎవరి పేరుమీద తీయాలనే వివరాలను పొందుపరచాలని కోరారు.రూరల్ ఏఈ, పట్టణ ఏఈ, ఈఆర్ ఓ కార్యాలయాల పేర్లను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కొందరు విద్యుత్ అధికారులు, విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదని , సమయపాలన కూడా పాటించడం లేదని ఆరోపించారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక(ఈ సీ జి ఆర్ ఎఫ్) చైర్మెన్ పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఫ్యూజ్ ఆఫ్ కాల్ కొరకు 1912ను ఉపయోగించాలని కోరారు. వేదిక ద్వారా ప్రతి నెలా సమావేశాలు నిర్వహిస్తూ, విద్యుత్ సమస్యలైన లో- ఓల్టేజ్, కొత్త కనెక్షన్స్ , మీటర్ బిల్లింగ్, పేరు మార్పు మొదలగు సమస్యలు పరిష్కారం చేస్తున్నామన్నారు.భువనగిరి వినియోగదారుల సేవా కేంద్రంలో వారం లోపు సూచికలు ఏర్పాటు చేయాలని, వివిధ కార్యాలయాల బోర్డులను కూడా ఏర్పాటు చేయాలని డీఈని ఆదేశించారు.ఈ సమావేశంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక మెంబర్ ఫైనాన్స్ ఎస్. రామాంజనేయనాయక్, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ఈ సుధీర్‌కుమార్, డీఈఎస్. వెంకటేశ్వర్లు, ఎస్ఏఓలు బాలచంద్రుడు, శ్రీనివాసాచారి, ఏడీలు ఆనంద్‌రెడ్డి (భువనగిరి) మచ్చేంధర్ (బీబీనగర్) రాజశేఖర్ (ఆలేరు) బాలు (మోత్కూరు), ఏఈ, సాయికృష్ణ, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు మాటూరి బాలేశ్వర్, పొలిశెట్టి అనిల్‌కుమార్, విద్యుత్ వినియోగదారులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి

జిల్లా కేంద్రంలోని బస్టాండ్ లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ గురువారం రాత్రి ,బస్టాండ్ లోని వసతుల పరిశీలనకు వచ్చిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ప్రధానంగా వరంగల్ రీజియన్ చెందిన డిపో లో బస్సులు భువనగిరి బస్‌స్టేషన్ లోనికి రావడం లేదన్నారు. ఆయన అన్నారు. భువనగిరి నుండి ఉప్పల్ వరకు షటిల్ బస్సులు, డీలక్స్ బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు.నెల రోజులుగా బస్టాండ్‌లోని వాటర్ ప్లాంట్ పనిచేయడం లేదన్నారు.దానిని సక్రమంగా పనిచేసేటట్లు చూడాలని కోరారు.భువనగిరి బస్టాండులో ప్రయివేట్ వాహనాలు, ముఖ్యంగా ఆటోలు విపరీతంగా వచ్చి ప్రయాణికులకు ఇబ్బందులు కల్గిస్తున్నాయన్నారు. భువనగిరి బస్టాండ్‌లో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని కోరారు.బస్టాండ్‌లో యాచకులు, వసతి లేనివారు అధికంగా ఉన్నారని, వారికి నిరాశ్రయులకేంద్రంలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

జీవో 317 కమిటీ చైర్మెన్ పొన్నం ప్రభాకర్‌కు వినతి

- నష్ట పోయిన ఉద్యోగ,ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు పంపాలి
- రాష్ట్ర బంజారా ఉద్యోగుల సంఘం

నవతెలంగాణ-మిర్యాలగూడ

గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన 317 జీవోతో నష్టపోయి ఇతర జిల్లాలకు బదిలీ అయి ఇబ్బంది పడుతున్న ఉద్యోగ,ఉపాధ్యాయులకు ప్రభుత్వం వెంటనే వారి స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు పంపాలని కోరుతూ బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్రం ఆధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడలో 317 కమిటి చైర్మెన్,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ ఉత్తం కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంలో ఉద్యోగ,ఉపాధ్యాయులకు మేలు చేయాల్సింది పోయి 317 జీవో తీసుకువచ్చి ఇతర జిల్లాలకు పంపి ఉద్యోగులను గత ప్రభుత్వం ఇబ్బందుల పాలు చేసిందని చెప్పారు.గత మూడు సంవత్సరాల నుండి ఇతర జిల్లాలలో ఉద్యోగులు అనేక అవస్థలు పడి మానసికంగా కుంగి పోయి మృతి చెందారని తెలిపారు.ఎన్నికల సమయంలో ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 317 జీవోతో ఇతర జిల్లాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులందరిని వారి సొంత జిల్లాలకు వెంటనే పంపెలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఎటువంటి షరతులు లేకుండా వారి స్థానికతను చదువుకున్న సర్టిఫికెట్ ఆధారంగా నిర్ధారించి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు మక్ల నాయక్, భాష్యా నాయక్,పంతులు నాయక్ పాల్గొన్నారు. .



వైద్య కళాశాల ప్రధాత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

పట్టణంలోని సాగర్‌రోడ్డులో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య కళాశాల ప్రధాత ,మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా ప్రజల సౌకర్యం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం నల్గొండ జిల్లాకి వైద్య కళాశాల మంజూరు చేసి నిర్మాణాన్ని కూడా పూర్తి చేసిందన్నారు. ఫ్పుడు రేవంత్ సున్నాలు వేసి నేనే చేసిన అని గొప్పలు చెప్పుకుంటుండన్నారు. జిల్లా ప్రజాలకు ఎవరు మెడికల్ కాలేజీ కి నిధులు కేటాయించి నిర్మాణం పూర్తి చేసారో తెలుసునన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తలారి పరమేష్, రామచంద్రపురం సర్పంచ్ మల్లేపల్లి అనిల్, దుబ్బాక రాజు,అంబటి ప్రణీత్,నల్లబోతు అఖిల్,తలారి వెంకన్న, శివ శంకర ప్రసాద్,అనుముల యాదయ్య తధితరులు పాల్గొన్నారు.

గిరిజన ఉపాధ్యాయ సంఘం మండల కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం నాంపల్లి మండల కార్యవర్గ సమావేశం శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించారు . ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారుగా బాలాజీనాయక్, అధ్యక్షులు ఆర్.లక్కునాయక్, ప్రధాన కార్యదర్శి ఆర్. సక్రూ, ఉపాధ్యక్షులు డి. విమల, కె. శ్రీను, కోశాధికారి మోహన్ లను ఎన్నుకున్నట్టు ఎన్నికల అధికారి తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బానావత్ సైదులు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి నాయక్ తెలిపారు.

ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్‌దే

నవతెలంగాణ-చిట్యాల



బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో గల ఉదయ సముద్ర ప్రాజెక్టు తీసుకువచ్చి పూర్తిచేసిన ఘనత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దే అని చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యేగా ఉండి అప్పటి సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి నీ ఒప్పించి ఇక్కడ రైతంగం పడుతున్న బాధలను మంత్రి కళ్ళారా చూసి 2008లో 700 కోట్ల రూపాయల తో ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి 2014 వరకు పనులు పూర్తి కావడంతో అనంతరం వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు పూర్తయితే కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న ఉద్దేశంతో ప్రాజెక్టును పూర్తి చేయలేదని విమర్శించారు. నేడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా ఉండి సీఎం రేవంత్ రెడ్డిని ప్రాజెక్టు దగ్గరికి తీసుకొచ్చి పెండింగ్ లో ఉన్న పనులకు నిధులు కేటాయించి పూర్తి చేస్తుండడంతో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కు ఈ ప్రాజెక్టు పూర్తయితే తన ఉనికి ఉండదని ఉద్దేశంతో ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వమే పూర్తి చేసిందని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. నేడు జరిగే సీఎం పర్యటనకు మండలం నుంచి 6000 పైగా ప్రజలను తరలిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు జడల చిన్న మల్లయ్య, పోకల దేవదాస్, మారగోని అంజనేయులు, ఎద్దుల పూరి కృష్ణ, పోష బోయిన నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పలకరింపుతో వ్యాధులు దూరం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

సుస్థితో, అనారోగ్యం పాలై, ఎంతో బాధతో ఆస్పత్రికి



వస్తే వైద్యులు, సిబ్బంది చిరునవ్వుతో ఆ రోగి మొహం చూస్తూ.. భుజంపై చేయి వేసి ఆప్యాయతతో పలకరిస్తే సగం వ్యాధి నయమవుతుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో పల్లివాడ గ్రామానికి చెందిన కళ్లెం వినయ్ నూతనంగా ఏర్పాటు చేసిన గురు హాస్పిటల్, శ్రీ భవాని మెడికల్ హాల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.మంచి చికిత్స అందిస్తే పేషంట్స్ దూర ప్రాంతాలకు వెళ్లకుండా దగ్గరలో అందుబాటులో ఉన్న హాస్పిటల్స్ వస్తారన్నారు. డబ్బే ప్రధానంగా ఉండకుండా సేవా విధానాన్ని అవలంబించాలని సూచించారు.వారికున్న జబ్బు వివరాలను కులంకశంగా వివరించి చెప్పాలన్నారు.నడిచే దేవుడు డాక్టర్ అనే మాటను నిజం చేసి చూపించాలని అప్పుడు స్థాపించిన వైద్యశాల విజయవంత మవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖవైద్యులు కోట్యానాయక్, కాంగ్రెస్‌జిల్లా నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, జినుకుల ప్రభాకర్, బత్తుల కృష్ణగౌడ్, గోదాసు పృథ్వీరాజ్, పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జమీరోద్దీన్, గుత్తా నరసింహారెడ్డి, ఎండిఅక్రమ్, కూనూరు సాయికుమార్‌గౌడ్, కూనూరు గోపాల్, గురువయ్య, బొడ్డు సురేందర్‌రావు, కడమంచి స్వామి, మోటే రమేష్, కొమ్ము శేఖర్, కోట సుధాకర్, గురుకుశివ, డోగిపర్తి సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

సర్వే డాటా ఎంట్రీ పగడ్బందీగా నిర్వహించాలి

- అడిషనల్ కలెక్టర్ గంగాధర్

నవతెలంగాణ-రామన్నపేట



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను ఎనిమినేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా పగడ్బందీగా డాటా ఎంట్రీ చేయాలని బోని అడిషనల్ కలెక్టర్ గంగాధర్ సూచించారు.శుక్రవారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వే ఆన్‌లైన్ డాటా ఎంట్రీ పనితీరును పరిశీలించారు.స్థానిక ఎంపీడీవో యాకుబ్‌నాయక్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.వారు అడిగిన పలు ప్రశ్నలకు అదనపు కలెక్టర్ పరిష్కారం సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో డాటా ఎంట్రీ పనితీరు సంతృప్తిగా ఉందన్నారు.అందరూ సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు.రామన్నపేట మండలంలో వంద శాతం సమగ్ర కుటుంబ సర్వే ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు.జిల్లాలో 2.69 లక్షల ఇండ్ల సర్వే జరిగిందన్నారు. మండలంలో 19,437 ఇండ్ల సర్వే పూర్తయిందని నమోదు ప్రక్రియ కూడా పూర్తయ్యిందన్నారు.రామన్నపేట మండలం జిల్లాలో ప్రథమస్థానం, రాష్ట్రంలో రెండో స్థానంలో ఉందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం సంబంధించిన యాప్‌ను ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్దిదారుల ఎంపికకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీఓ భూక్యాయాకుబ్‌నాయక్, టీవోటీ శ్రీనివాస్ ఉన్నారు.

స్వర్ణకార ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయాలి

- స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యదర్శి తొగిటి మురళి

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకారుల సంక్షేమానికి స్వర్ణకార ఫెడరేషనన్‌ని ఏర్పాటు చేసి స్వర్ణకారుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలని స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు తొగిటి మురళి అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కర్రి వేణు మాధవ్ శుక్రవారం జిల్లా కేంద్రానికి రావడంతో ఆయనను ఘనంగా సన్మానించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన భాగమైన స్వర్ణకార, వృత్తి కళాకారులు నేడు ఉపాధి కరువై వృత్తి వదలలేక ఇతర పనులు చేయలేక అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం బ్యాంకులోన్ ద్వారా బంగారు బిస్కట్లను స్వర్ణకారులకు అందిస్తున్నారని, అలాగే స్వర్ణకార ఫెడరేషన్ను ఏర్పాటు చేసి స్వర్ణకారుల అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేసినట్లుగా మన రాష్ట్రంలో కూడా స్వర్ణకార ఫెడరేషన్ను ఏర్పాటు చేయాలని ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ సలహాదారుల నారాయణ్ దాసు రామాచారి, జిల్లా ఉపాధ్యక్షులు అనుముల బ్రహ్మచారి, రాగి శ్రీనివసచారి, అనుముల గోవిందచారి, భాస్కరాచారి, రహీం, రమేష్, తంగేళ్లపల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు

12న ఇందిరాపార్క్ వద్ద ధర్నా

నవతెలంగాణ-అర్వపల్లి



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గొల్లకురుమలకు రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ హామీని తక్షణమే హామీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 12న ఇందిరా పార్క్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం జీఎంపీస్ ఊ జిల్లా సహయ కార్యదర్శి వజ్జ వినయ్ యాదవ్ గొల్లకురుమలకు పిలుపునిచ్చారు. శుక్రవారం కేంద్రంలోనీ ప్రజా సంఘాల భవనంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొల్లకురుమల అకౌంట్లోకి రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి మొఖం చాటేసిందని ఎద్దేవా చేశారు, ఎన్నికల సందర్భంలో గొల్లకురుమల ఓట్లను ఉపయోగించుకోవడం కోసమేనా మీ హామీ అని మండిపడ్డారు, ధర్నాను విజయవంతం చేయాలన్నారు.

గిరిజన ఆణిముత్యానికి నాలుగు ఉద్యోగాలు

నవతెలంగాణ-నేరేడుచర్ల



మండలంలోని మారుమూల గ్రామమైన పులగంబండ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని జగనాతండాకు చెందిన అంగోతు రవీందర్ నాయక్, అంబాలీల కుమార్తె టీఎస్‌పీఎస్సీ మల్టిజోన్ జనరల్ జేఎల్‌లో 14వ ర్యాంకు సాధించింది. ఇవే కాకుండా మరో 3 ఉద్యోగాలు గురుకుల జేఎల్ స్టేట్26వ ర్యాంకు, పీజీటీ 30వ ర్యాంకుతో పాటు టీజీటీ కూడా సాధించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టపడి సాధన చేసి చదివితే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సులబమని తెలిపారు. నాలుగు ఉద్యోగాలు సాధించిన అంగోతు శాంతిని గ్రామస్తులు అభినందించారు.

డ్రయినేజీ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మునగాల



మండలం రేపాల గ్రామంలో నెల కొన్ని డ్రెయినేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు తుమ్మ సతీష్ కోరారు. శుక్రవారం ఎంపిఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించి గ్రామ సమస్యలను ఆయన దృష్టి కి తెచ్చారు.గ్రామం లో విధి కుక్క లో నివారణకు చర్యలు చేపట్టాల న్నారు.మంచినీరు కలుషితమౌ వుందని గుర్తుచేశారు.ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి వందరోజుల పని కల్పించాలని సూచించారు. అర్హులైన పేద లందరికీ ఇళ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. గ్రామంలో గ్రామ సభలు నిర్వహించకుండా అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సోంపంగు జానయ్య, గంట వెంకటేశ్వర్లు,గండు రామ స్వామి,పేరెల్లి వెంకన్న, సామాజిక కార్యకర్త పేరెల్లి బాబు, పింగలి వెంకన్న పాల్గొన్నారు.

15న సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బీబీనగర్



ఈనెల 15న చౌటుప్పల్‌లో జరిగే సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చంద్రారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయం వద్ద బహిరంగ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ఈనెల 15 ,16, 17వ తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభల సందర్భంగా జరుగు బహిరంగసభ జన జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ బహిరంగసభకు మండలంలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతారన్నారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, కార్యదర్శి ఓవల్‌దాస్ సతీష్, నాయకులు మంద కిరణ్‌కుమార్, హరికృష్ణ, శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ప్రభుత్వ జూనియర్ కళాశాల యాదగిరిగుట్టలో ఎన్ఎన్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ఆలేర్ మొబైల్ హెల్త్ టీంకు చెందిన డాక్టర్లు కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో డాక్టర్లు విద్యార్థుల ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకొని వాటికి సంబంధించిన మందులను ఉచితంగా పంపిణీ చేశ్వారు.ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆహార నియమాలను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మంజుల, ఎన్ఎన్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాంబాబు,డాక్టర్స్ ప్రశాంత కవితా,ఫార్మాసిస్ట్ సంగీత ,ఏఎన్ఎం అనిత, కళాశాల అధ్యాపక బృందం,విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో,క్యాబ్ టాక్సీ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఆటో,క్యాబ్ టాక్సీ డ్రైవర్ల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న వ్యతిరేక విధానాల్ని నిరసిస్తూ డిసెంబర్ 7వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన ఆటో, కార్ టాక్సీల ఒక్కరోజు బంద్ కార్యక్రమానికి విజయవంతం చేయాలని సాగర్ ఆటో యూనియన్ అధ్యక్షులు బద్రి పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ఒక్కరోజు బంద్ కు సంబంధించిన వాల్ పోస్టర్ ను నాగార్జునసాగర్, హిల్ కాలనీలో , ఆటో యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు జి బద్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఫ్రీ బస్సు వల్ల నష్టపోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని, ఆటో క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 15000 రూపాయలు ఇవ్వాలని, ఆటో, రవాణా రంగ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కొత్త ఆటో పర్మిట్లను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు వలి, వంశీ ,పృధ్వి, నరేష్, నరసింహారెడ్డి, శివ పాల్గొన్నారు.

ఘనంగా యోగానందచార్యుల జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-అర్వపల్లి

కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు దరూరి యోగానందా చార్యులు జన్మదిన వేడుకలను మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అర్వపల్లి సెంటరులో భారీ కేక్‌ను డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందా చార్యులు కట్ చేసి, జన్మదిన వేడుకలను ఘనంగా ప్రారంభించారు. పార్టీ నాయకులు ఆయనకు ఖడ్గమను బహూకరించారు కాసర్ల పడుకోమాల గ్రామంలో కేక్ కట్ చేసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి నర్సింగ శ్రీనివాస్ గౌడ్ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జోహార్, జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్,మండల అధ్యక్షుడు శిగ నసీర్ గౌడ్, బొర్రా గిరిబాబు,జేరుపోతుల సోమయ్య,పెసర సతీష్ రెడ్డి, బౌరోజు ఉపేందర్,శ్రీను, దొనకొండ వెంకన్న సాయి,నవీన్, కృష్ణమూర్తి, సంతోష్ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో రైతు మృతి

నవతెలంగాణ-గరిడేపల్లి



విద్యుద్ఘాతంతో రైతు మృతి చెందిన ఘటన మండలంలోని ఎల్బీనగర్ గ్రామంలో శుక్రవారం జరిగింది. వివరాల్లోకెళితే గ్రామానికి చెందిన కర్నె వీరారెడ్డి (45) తన పొలం వద్ద తూములో రాళ్ల ఇరకడంతో జెసిబి సహాయంతో తొలగించారు. అనంతరం అక్కడే ఉన్న ఇనుప పైపు తీసుకుని రాయిని రాళ్లను తొలగించే క్రమంలో పైన ఉన్న 11 కెవి విద్యుత్ తీగల కు ప్రమాదవశాత్తు తగలడంతో స్పృహ కోల్పోయాడు. వీరారెడ్డిని వెంటనే మిర్యాలగూడ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. చనిపోయిన వీరారెడ్డికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-క్లాక్ టవర్

ఆశాలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సీఐటీయూ ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేల ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని. పీఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని మాన్యం చెల్క, లైన్‌వాడ అర్బన్ ఆరోగ్య కేంద్రాల్లో ఆశావర్కర్స్ ధర్నా నిర్వహించి మెడికల్ ఆఫీసర్ల కు ఆశ వర్కర్ల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ గత 15 రోజుల సమ్మె హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు, ఫిబ్రవరి 9న, జూలై 30న ఆరోగ్య శాఖ కమీషనర్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో ఆయూనియన్ మన్యం చెల్క , లైన్ వాడ అర్బన్ పీహెచ్‌సీ నాయకులు చింత వజ్రమ్మ ప్రేమలత ,వీరభద్రమ్మ ,సబిత, సౌజన్య, టి స్వప్న ఎం. శోభ, ఎం.సువర్ణ, షమీమ్, ఇద్దమ్మా తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ, ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ,నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఇస్రాత్ ఉన్నిసా కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రూ.18 వేలు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని,పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు దేపావత్ కవిత, కోరే లలిత, ఎదుళ్ళ కవిత , ఎదుళ్ళ సునీత, విజయలక్ష్మి, శోభ ,అనిత, అందాలు, ధనలక్ష్మి, నీలిమ, సరిత, భాగ్యమ్మ, సైదమ్మ, పద్మ, నాగమణి, సైదమ్మ అరుణ, రజిత, అనిత, సునీత, రేణుక, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రజిత కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్స్ నిర్వాహకురాలు ఐతబోయిన రజిత రాంబాబు గౌడ్ దంపతులు తమ కుమార్తె పుట్టిన రోజు వేడుకలను పారిశుధ్య కార్మికుల సమక్షంలో ఘనంగా నిర్వహించి వారితో కలసి కేక్ కట్ చేయించి, సహపంక్తి భోజనాలు చేసి, శాలువాతో సత్కరించి పారిశుధ్య కార్మికులు కూడా తమ కుటుంబ సభ్యులే అని చాటి చెప్పారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మిని ట్యాంక్ బండ్ సమీపంలోని తమ కుమార్తె ఐతబోయిన శరణ్య 15వ జన్మదిన వేడుకలను పారిశుధ్య కార్మికులతో కలసి వారు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

మల్లు వెంకటనర్సింహారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-చింతలపాలెం



మల్లు వెంకట నరసింహారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలకేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు, మాజీ సిపిఎమ్ కేంద్ర కమిటీ సభ్యులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మల్లు వెంకట నరసింహారెడ్డి గారి 20వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారన్నారు. కామ్రేడ్ మల్లు నరసింహా రెడ్డి గారి ఆశయ సాధనకు కృషి చేయాలని, ఆయన అడుగు జాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కందుల సుందర్మలేశ్వర్ రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి జంగాల పుల్లయ్య. రెండో శాఖ కార్యదర్శి షేక్ జానిమియా, మండల కమిటీ సభ్యులు ఎర్రబోలు గోవిందరెడ్డి, షేక్ మస్తాన్, కే భాస్కర్ రెడ్డి, మంగయ్య, షేక్ మదార్, సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సీఎం చొరవ తీసుకోవాలి

నవ తెలంగాణ-దామరచర్ల

మండలం లోని యాదాద్రి థర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్ లోని యూనిట్ -2 ప్రారంభానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దామరచర్ల మండల అభివృద్ధి కి నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం.వినోద్ కోరారు.దామరచర్ల మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడారు. సీఎం పర్యటన కావడంతో ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిధులు విడుదల చేస్తారని ప్రజలు, యువకులు ఎదురుచూస్తున్నారని చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీకి కనీసం రూ 30 లక్షలు నిధులు మంజూరు చేయడం తోపాటు ,పవర్ ప్లాంట్ ఎస్ ఎస్ ఆర్ బాధిత గ్రామాలుగా నరసాపురం, తిమ్మాపురం, పుట్టలగడ్డ గ్రామాలను తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం కొరకు భూములు కోల్పోయిన వారందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని అన్నారు .దామరచర్ల మండలంలో పెండింగ్లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పనుల ను త్వరగా పూర్తి చేయించాలని కోరారు. మండలాన్ని అభివృద్ధి వైపు నడిపించే విధంగా ప్రయత్నం చేయాలని దామరచర్ల సిపిఎం పార్టీ వైపు నుండి డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. మంత్రులు ఉప ముఖ్యమంత్రి మండలంలో పర్యటన చేసినప్పటికీ మండలానికి ఒక్క పైసా కూడా కేటాయించ లేదని చెప్పారు. స్వయంగా ముఖ్యమంత్రి ఈ ప్రాంతానికి వస్తున్నందున పెద్ద ఎత్తున నిధులు మండలానికి కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే తోపాటు స్థానిక నాయకులు స్థానిక సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం , అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపా నాయక్, ఎర్ర నాయక్, కోటిరెడ్డి, ఖాజా మొహిద్దీన్, దయానంద్, సుభాని, చంద్రకళ, శ్రీను, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నవ తెలంగాణ -నకిరేకల్

ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షులు యానాల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ద్విచక్ర వాహన ర్యాలీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం నెల్లిబండ గ్రామంలో జండా ఆవిష్కరించి మాట్లాడారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని, కాంగ్రెస్ అంటేనే మోసకారి కుంభకోణాల పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకే బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల వెంకన్న, ఐతగోని అనిత ,గోలి ప్రభాకర్, చినేని జానీ, గుడుగుంట్ల సాయన్న, బుడిగ సైదులు, చనగాని రాములు, యానాల శంకర్ రెడ్డి, బండమీది శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ గుడికి రూ.20వేల విరాళం అందజేత

నవతెలంగాణ- మునుగోడు

మండలంలోని చీకటిమామిడి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ 20 విరాళములు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో భక్తి భావం పెరిగినప్పుడే కులమత విభేదాలు లేకుండా అందరూ స్నేహభావంతో కలిసి ఉంటారని అన్నారు . ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ధర్మయ్య, జీడిమెట్ల శీను, జీడిమెట్ల చంద్రయ్య జీడిమెట్ల ముత్తయ్య చింతల లింగయ్య, జగన్, జీడిమెట్ల స్వామి, మేడి కరుణాకర్ చింతల శ్రీను ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గుండా కిష్టయ్యకు నివాళులు

నవతెలంగాణ -శాలిగౌరారం

మండలంలోని గురజాల గ్రామంలో మాజీ సర్పంచ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండా శ్రీను తండ్రి గుండా కిష్టయ్య దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే గాదరికిషోర్‌కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి హాజరైన చిత్రపటానికి నివాళులర్పించారు. నివాళు లర్పించిన వారిలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు ఐతగోని వెంకన్న గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ కట్ట లక్ష్మమ్మ - కట్ట వెంకటరెడ్డి, మామిడి సర్వయ్య,రాచకొండ గణేష్ మామిడి రమేష్ ఆలకుంట్ల వెంకన్న పనికర కమలాకర్ నిమ్మనగొట్టి నాగరాజు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన దూదివెంకటాపురం విద్యార్థులు

నవతెలంగాణ-రాజపేట

పాఠశాల 68వ, క్రీడా సమాఖ్య ఉమ్మడి నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో డిసెంబర్ 3వ తేదీన నిర్వహించిన సాఫ్ట్‌బాల్ సెలక్షన్‌లో దూదివెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్-17 బాలుర విభాగంలో ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి శుక్రవారం తెలిపారు.గంజి భానుతేజ 10వ తరగతి, వస్పరి ఉపేందర్ 10వ తరగతి పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు.ఈ పోటీలు నిజామాబాద్ జిల్లా ఆర్మూరులో డిసెంబర్ 7, 8 మరియు 9 తేదీలలో జరగనున్నాయని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మధు తెలిపారు.రాజపేట మండలంలో గణిత టాలెంట్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత టాలెంట్‌పోటీల్లో పారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్.సాయి ప్రీతం రెండో బహుమతి సాధించింది.వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశి కుమార్, విస రమేష్,రాంప్రసాద్, ప్రవళిక అభినందించారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యోగాతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి యోగా కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో యోగా చాలా ముఖ్యమైందని తెలిపారు.జీవితంలో సాధించాలంటే మొదటఆరోగ్యంగా ఉండాలన్నారు. యోగా వల్ల మానసిక పరిపక్వతతో పాటు శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుందని పేర్కొన్నారు.యోగా వలన మెదడుకు ఆక్సిజన్ సంపూర్ణంగా అందుతుందన్నారు.



ఉద్యోగంలో పని ఒత్తిడి తగ్గించుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా రెవెన్యూ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా యూత్ వెల్ఫేర్ అధికారి ధనంజేయ, యోగా మాస్టర్ శివ పాల్గొన్నారు.

అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలి :ఎమ్మెల్యే



నవతెలంగాణ-మిర్యాలగూడ

అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా సాగర్ రోడ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం రాజ్యాంగం రూపొందించారని తెలిపారు .ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలకు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, స్కైలాబ్ నాయక్, బెజ్జం సాయి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో...

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆ సానీకట రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రవి నాయక్, భవాండ్ల పాండు, లక్ష్మీనారాయణ, ఊర్మిళ, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వై జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోఆ సంఘం అధ్యక్షులు కొమ్మ శ్రీనివాస్ ,రామకృష్ణ సీనియర్ నాయకులు శ్రీనివాస్ చింతలచెరువు మురళి మంద శ్రీనివాస్ పోలేపల్లి శ్రీనివాస్ శివమణి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మాల మహానాడు ఉద్యోగుల సంఘం, వికలాంగుల హక్కుల పోరాట సమితి, బిఆర్ఎస్, టిడిపి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసే నివాళులు అర్పించారు.

కెనరా బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-చౌటుప్పల్

కెనరా బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. శుక్రవారం పట్టణకేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన కెనరా బ్యాంకు చౌటుప్పల్ బ్రాంచిని ఆయన ఆబ్యాంకు మేనేజర్ ఎన్.శాంతికుమార్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శాంతికుమార్ బ్యాంకులోని వివిధ సేవల గురించి ఖాతాదారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కె.శివరామకృష్ణ, డివిజనల్ మేనేజర్లు సంజీవ్‌కుమార్, ఫణీంద్ర, రాఘవేంద్ర, బ్రాంచి మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇబ్బంది పడుతున్న రైతులు

- సమయానికి రాని తహసీల్దార్, ఆపరేటర్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, కంప్యూటర్ ఆపరేటర్ సమయానికి రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని రైతుల ఆరోపిస్తున్నారు.మధ్యాహ్నం రెండు గంటల తర్వాత కార్యాలయానికి కార్యాలయానికి వచ్చినట్లు రైతుల ఆరోపించారు.శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కోసం 8 మంది స్లాట్స్‌ను బుక్ చేసుకున్నట్టు తెలిసింది.రైటర్లు, కంప్యూటర్ ఆపరేటర్ తహసీల్దార్ రైతుల వద్ద అదనప డబ్బులు వసూలు చేస్తున్నట్లు రైతుల ఆరోపిస్తున్నారు.ఆపరేటర్ వచ్చేది,రానిది ముందుగానే స్లాట్ బుక్ చేసుకున్న రైతులకు డాక్యుమెంట్ రైటర్లు సమాచారం ఇస్తున్నట్టు ఆరోపించారు.తహసీల్దార్ లేకపోయినా కంప్యూటర్ ఆపరేటర్, డాక్యుమెంటు రైటర్లు కలిసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి



చేస్తున్నట్లు తెలుస్తుంది.శుక్రవారం రిజిస్ట్రేషన్లకు వచ్చిన రైతులు నిరాశ పదవిని దెగ్గరికి వెళ్లిపోయారు.కొంతకాలంగా తహసీల్దార్‌కార్యాలయంలో ఇదే వ్యవహారం నడుస్తున్నట్లు స్థానికులు గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-భువనగిరి

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ అన్నారు.శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చిత్రపటాలకు మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. బస్టాండ్ లో మహిళా ప్రయాణికులుకు మిఠాయిలు పంచి ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బీఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నిరుపేద కుటుంబాలకు కార్పొరేటర్ స్థాయిలో వైద్యం అందజేయడం జరుగుతుందన్నారు. మహిళలకు, రైతులకు, యువకులకు పెద్ద పీట వేస్తుందన్నారు.ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక బీజేపీ, బీఆర్ఎస్ వాళ్లు తిక్కతిక్కగా మాట్లాడుతున్నారన్నారు.పదేండ్లుగా వారు చేసిందేమీ లేదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ హవెజ్ చిస్తి,మార్కెట్ కమిటీ చైర్మెన్ రేఖ, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,మాజీ చైర్మెన్, రాష్ట్ర నాయకులు నీలం వెంకటస్వామి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్, జిల్లా కార్యదర్శి లక్ష్మి,బ్లాక్ అధ్యక్షురాలు స్వరూప,మాజీ కౌన్సిలర్ మంజుల, మండల అధ్యక్షురాలు పి.రజిత, పట్టణ అధ్యక్షురాలు స్వాతి, పద్మ, మంజుల, కళ్యాణి, లక్ష్మి ,వాళ్లమని బాలేశ్వరి, మంగమ్మ, శిరీష పాల్గొన్నారు.

11న యాదగిరి గుట్టలో గిరి ప్రదక్షిణ

నవతెలంగాణ-తిరుమలగిరి

అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచారసభ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో డిసెంబర్ 11 బుధవారం ఉదయం 6 గంటల నుండి యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం గిరి ప్రదక్షిణం ఉంటుందని అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బేతోజు భాస్కరాచారి తెలిపారు. గిరి ప్రదక్షణ చేసిన స్వాములకు ఉదయం 7:30 గంటల నుండి 8:45 వరకు ఆలయ గర్భగుడి దర్శనం ఉంటుందని తెలిపారు.కావున చుట్టుపక్కల పరిసర ప్రాంతాల అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, హనుమాన్ స్వాములు అధిక సంఖ్యలో గిరి ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసి లక్ష్మీ నరసింహ స్వామి గర్భగుడి దర్శన భాగ్యం చేసుకోగలరని తెలిపారు.

దేవాలయ భూముల పరిశీలన



నవతెలంగాణ-చింతలపాలెం

మండల పరిధిలోని చింత్రియాల గ్రామములో శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానము భూములను తహశీల్దార్ తుమ్మల సురేందర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమీషనర్ శ్రీమతి అన్నెపర్తి సులోచన గారు పరిశీలిలించారని దేవాలయ కార్యనిర్వాహణాధికారి యంపీ లక్ష్మణ్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింత్రియాల గ్రామములోని భూమి సర్వే నెంబర్ 601-602 లో మొత్తము ఎ.5-07 గుంటలు గతములో ప్రభుత్వము వారు బలహీన వర్గములకు ఇళ్లకు కేటాయించగా, వారు ఇంతవరకు దేవస్థానమునకు ఎలాంటి నష్ట పరిహారము రాలేదని, ఇట్టి భూమిలో ఇంతవరకు ఎలాంటి నిర్మాణములు కానందున, ఈ సమస్యను పరిష్కరించుటకు గాను, హుజుర్నగర్ రెవిన్యు డివిజినల్ అధికారి ఉత్తర్వులు ననుసరించి శుక్రవారం నాడు వారు సంయుక్తముగా పైన తెలిపిన భూమిని ఇన్స్పెక్షన్ చేసినారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సత్యనారాయణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వాసుదేవారావు, రెవిన్యూ సిబ్బంది, అర్చకులు అగ్నిహెూత్రం కిషోర్ బాబు, సమీప దేవాలయముల ఈవోలు గుజ్జుల కొండారెడ్డి, టి.వి.చలపతి, సి.హెచ్. వెంకటనారాయణ, ఎస్. శంభిరెడ్డి, సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్, శ్రీనివాస రెడ్డి, నర్సింహారెడ్డి, ఎమ్. బసివిరెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొనినారు.

తండ్రి మృతితో మనస్థాపం చెంది కుమారుడు ఆత్మహత్య

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



తండ్రి అనారోగ్యంతో అకాలంగా మనస్థాపన చెందిన కుమారుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ,సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కాటం రాములు ఆరోగ్యం బాగాలేక గురువారం సాయంత్రం మృతి చెందాడు.శుక్రవారం సాయంత్రం అంత్యక్రియలు ముగిశాయి.తండ్రి అనారోగ్యంతో మృతి చెందడం తల్లి అనారోగ్యంగా ఉండడం సోదరుడు హైదరాబాదులో నివాసం ఉంటుండడంతో ఇక నేను ఒంటరిగా ఉండి ఏం ప్రయోజనమని తీవ్ర మనస్థాపానికి గురై సమీపంలోని వ్యవసాయ భావి వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

ప్రభుత్వ విప్ ఐలయ్యను కలిసిన మంగ ప్రవీణ్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా ఘనవిజయం సాధించిన మంగా ప్రవీణ్ శుక్రవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్‌కు వెన్నుముక అయిన యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి యువజన కాంగ్రెస్ ముందుండాలన్నారు.యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించిన ప్రవీణ్ కు శుభాకాంక్షలు తెలియజేసి అన్నివేళలా అందుబాటులో ఉంటానని యువజన కాంగ్రెస్‌కు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

యూటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా సుదర్శన్‌రెడ్డి, రవీందర్

నవ తెలంగాణ భువనగిరి కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భువనగిరి మండల శాఖ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు సంగు వనిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో భువనగిరి మండల నూతన కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా పులిమామిడి సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పంతంగి రవీందర్, ఉపాధ్యక్షులుగా వి.శ్రీదేవి, ఆర్.రాందాస్, కోశాధికారిగా జై.మల్లేష్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సాంగ్ వనిత మాట్లాడుతూ పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే ప్రకటించి మంజూరు చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి రాజగోపాల్ మాట్లాడుతూ ఈనెల 8న బీబీనగర్‌లో జరిగే ఐదవ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా బాధ్యులు రాజగోపాల్, మెతుకు సైదులు, మురళి, మండల బాధ్యులు సుదర్శన్‌రెడ్డి, రవీందర్, శ్రీదేవి, రాందాస్, మల్లేష్ పాల్గొన్నారు.

ఆర్‌ఏఎఫ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్‌లో కవాత్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

పట్టణ కేంద్రంలో ఆర్ఏఎఫ్ పోలీసులతో శుక్రవారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మన్మథకుమార్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ప్రజలలో అభద్రత,శాంతి భద్రతలను కాపాడడంలో ప్రజలకు ఆర్ఏఎఫ్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించామన్నారు.పోలీస్‌స్టేషన్ నుండి వలిగొండ రోడ్డు అక్కడి నుండి బస్టాండు తంగడపల్లి రోడ్డు పలు ప్రాంతాలలో చౌటుప్పల్ పోలీసులతో రూట్ మార్చ్ నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ కమాండెంట్ వినోద్ పిఎస్ పూజేరి,ఆర్ఐ బి.రాజు, సబ్ ఇన్‌స్పెక్టర్లు యాదగిరి, కృష్ణ,మాల్ యాదవరెడ్డి,ఏఎస్ఐలు కర్నాకర్, జానయ్య పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి


చింతపల్లి

నవతెలంగాణ-చింతపల్లి

అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాల మహానాడు మండల కన్వీనర్, రాష్ట్ర కన్వీనర్ నల్లవెల్లి సంజీవ అన్నారు. శుక్రవారం మండలంలోని కురుమేడు, మాల్, నెల్వాలపల్లి, చింతపల్లి ఎక్స్ రోడ్లలో డాక్టర్


చింతపల్లి

బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల అధ్యక్షులు జెల్లా. నర్సింహా గౌడ్,గంటల ఆంజనేయులు, గోరటి సాలయ్య, నల్లబెల్లి సదానందం, బండి సైదులు, కూన మహేందర్ , కూన వెంకటయ్య,జక్కుల భాస్కర్, . పెంటమల్ల శీను , గోరటి రాజు, కూన వెంకటేష్ , మధు, ఆవుల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు మండల అధ్యక్షులు గాదరి జంగయ్య , కాంగ్రెస్ జిల్లా నాయకులు రాటకొండ నరేంద్ర ప్రసాద్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు కురుమేటి వెంకటరమణ మండల కేంద్రంలోని కుర్మేడు ఎక్స్ రోడ్లో, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కురుమేటి బజారు, గోరేటి సాలయ్య కురుమేటి.లక్ష్మయ్య ,కంబాలపల్లి గణేష్, కురుమేటి రామకృష్ణ, పొగాకు ఈశ్వరప్ప , అభిలాష్, శివ, పులికంటి యాదగిరి, జక్కుల భాస్కర్, కూన మహేందర్, కూన వెంకటయ్య , పెంటమల జంగయ్య, గోరటి రాజు కూన వెంకటేష్ , పెంట మల్ల శ్రీను, ముద్దం శేఖర్ గౌడ్, బుర్రి యాదయ్యగౌడ్, కురుమేటి డాన్ శీను, తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని నెల్వాలపల్లీ గ్రామంలో మాల మహానాడు చింతపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొడ్డటి మధు యాదవ్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల కన్వీనర్ గాదర్ జంగయ్య, రాష్ట్ర నాయకులు నల్లవెల్లి సంజీవ, కో కన్వీనర్ గంటల ఆంజనేయులు, గార్లపాటి మల్లయ్య, భూతం మల్లేష్, గార్లపాటి కృష్ణయ్య, అవుల సురేష్, గార్లపాటి పెద్దిరాములు, శిరమోని పెద్దయ్య, నారిమల్ల ప్రకాష్, గొడ్డటి రాజు, గజ్జల శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

చండూరు : భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి అన్నెపర్తి యాదగిరి ఆధ్వర్యంలో గుండ్రపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షులు సోమ శంకర్, జిల్లా నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు కళ్లెం సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్లాక్‌టవర్ : పట్టణంలోని డీఓ ఆఫీస్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నివాళు


నల్లగొండ

లర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణఈ కార్యక్రమంలో తెలంగాణ బెస్త సంగంరాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు అధికార ప్రతినిధి పుట్ట వెంకన్న జిల్లా కార్యదర్శి వీరమల్లు నాగరాజ్ గౌడ్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పగిళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ బైపాస్, భాస్కర్‌టాకీస్ వద్ద అంబేద్కర్ విగ్రహాలకు నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి , ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్‌చీర పంకజ్ యాదవ్, బొర్ర సుధాకర్, మైనం శ్రీనివాస్, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కనగల్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్య , కో ఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రి,మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి,మెరుగు గోపి, కందుల లక్ష్మయ్య,దొడ్డి రమేష్ బొజ్జ యాదయ్య, మాతంగి అమర్, దున్న యాదగిరి, గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు దాసరి విజయ్ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని 11వ వార్డు ఎస్సీ కాలనీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గుజ్జుల జనార్దన్ రెడ్డి, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ 11వ వార్డు నాయకులు కంచరకుంట్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఇంకా దళితులపై అనేకమైన అవమానాలు వివక్షత లు దాడులు అగ్రకుల అహంకార దాడులు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు దండంపల్లి పరశురాం శివనేని అంజయ్య సభ్యులు శ్రీకాంత్ పరమేష్ ,రమేష్, భాస్కర్ రాంబాబు, సురేష్ వైష్ణవ, పరశురామ్, జానీ, వెంకట్ నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

హాలియా : అనుముల మండలంలోని నాయుడుపాలెం గ్రామం లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాదిగ ఉద్యోగుల సమాఖ్య, మాదిగ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారంభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67 లో వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ ,విశ్రాంత ఏఎస్ఐ యడవెల్లి సోమశంకర్, మాజీ ఎంపీటీసీ, రమావత్ సర్దార్ నాయక్, , మాజీ వార్డు సభ్యులు యడవెల్లి రమేష్, మందా లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

దేరకొండ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పూలమాలవేసి నివాళులర్పించారు. బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలో శుక్రవారం మర్రిగూడ టౌన్ మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య,మాల మహానాడు మండల అధ్యక్షులు నాగిళ్ల మారయ్య ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎలిమినేటి సత్తిరెడ్డి,పగడాల యాదయ్య,ఎడ్ల ముత్తయ్య,వంపు వెంకటయ్య,ఈదా కాశి,యాచారం శేషగిరి,గ్యార ప్రకాష్,దామెర పాపయ్య,నక్క లక్ష్మయ్య,ఎండి బాబా,గ్యార రాములు,బట్లపల్లి రాములు,కోరే రవి సుధాకర్,నరేష్,అభి,సందేశ్,చరణ్,అజయ్,ఎండి సరిపద్దీన్,షర్ఫు,తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : మండల కేంద్రంలో సీపీఐ(ఎం)మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం బిఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు , సీఐటీయూ నాయకులు వేణీందర్ రెడ్డి , ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య మండల నాయకులు ఒంగూరి వెంకన్న అంజయ్య చౌడయ్య పాల్గొన్నారు.

శాలిగౌరారం :డాక్టర్ బిఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారంమండల కేంద్రంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తీగల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీడీవో జ్యోతిలక్ష్మి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, ఈకార్యక్రమంలో సూపరింటెండెంట్ గాదరి సుందరయ్య, ఎంఈఓ మండల


కేతపల్లి

సైదులు, మాల మహానాడు మండల నాయకులు ఉబ్బని వెంకన్న, యల్లమళ్ల సైదులు, కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి దాసరి దేవ చిత్రం, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సిరిపంగి రాములు, చిలుక నరసింహ,గండమల్ల నగేష్,పీరానాయకం రమేష్, చంద్రశేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

నాగర్జున సాగర్: నాగార్జునసాగర్ హిల్ కాలనీ లోని ఎస్ సి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు . అనంతరం సాగర్ కాంగ్రెస్ పార్టీ ఓబిసి అధ్యక్షులు జంగయ్య దళిత సంఘం నాయకులు ఆదాసు విక్రం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అలుపురి శ్రీనివాస్, పిల్లి శ్రీనివాస్ ,రాజా, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : భారత రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నాయకులు,డీ ఎస్పీ నాయకులు, జొన్నల గడ్డ నరేష్, శ్రీకాంత్, ప్రభుత్వ ఉద్యోగులు, తహశీల్దార్ గాజుల ప్రమీల మండల విద్యాశాఖ అధికారి రవి నాయక్,ఎం పి ఓ సుధీర్ కుమార్, ఆర్ ఐ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ఆధ్వర్యంలో మండలకేంద్రంలో శుక్రవారం ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ లు కిరణ్ ,నర్సయ్య , ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సదానందం, దాస్,గోపాల్ , ఎమ్మార్పీఎస్ నాయకులు శంబయ్య బి ఆరేస్ నాయకులు రఫీబాయ్ ,కోటిరెడ్డి , గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: మునుగోడు మండల కేంద్రానికి చెందిన బెల్లపు బాలశివరాజు కు జిల్లా కేంద్రంలోని హనుమాన్ నగర్ కు చెందిన అన్నపూర్ణ తో శుక్రవారం మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో వివాహం జరిగినది . వివాహం అనంతరం నవ దంపతులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . మునుగోడు మండలంలో వివాహం చేసుకొని పూలమాల వేసిన నవ దంపతుల ఫొటో సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టింది. నవ దంపతులకు అంబేద్కర్ వాదులు , పలు సంఘాల నాయకులు నవ దంపతులకు శుభాకాంక్షలు తో కొనియాడారు.

'మార్వాడీలు రాజస్థానీల మూలంగా ఉపాధికరువు'

నవతెలంగాణ- చింతపల్లి

మార్వాడీలు, రాజస్థానీయులు ఎక్కడా చూసినా వారే బిజినెస్ చేయడంతో స్థానికంగా ఉండేవారికి ఉపాధి లేకుండా పోతుందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మాల మానాడు జిల్లా కమిటీ సభ్యులు కూన వెంకటయ్య,ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ మండల కన్వీనర్ గాదరి జంగయ్య అన్నారు. శుక్రవారంమండలంలోని మాల్, కుర్మేడు, చింతపల్లి లో వర్తక వ్యాపారస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం రాకముందు బ్రిటిష్ వారు ఏ విధంగా వ్యాపారం కోసం భారతదేశం వచ్చి భారతీయులను బానిస సంకెళ్లు వేసి భారతదేశాన్ని ఆక్రమించుకుని పరిపాలించారో అదేవిధంగా మార్వాడీలు రాజస్థానీలు, వ్యాపారం కోసం వచ్చి, వారి వ్యాపారాలు విస్తరింప చేస్తున్నారని వారు అన్నారు. ఇది ఇలాగనే కొనసాగితే హైదరాబాద్, సికింద్రాబాద్, జంట నగరాలలోనే కాకుండా గ్రామాల్లో పల్లెటూరులో మండలాల్లో, పెద్దపెద్ద సెంటర్లో కూడలిలో, షెటర్స్, షాపులు కిరాయిలు తీసుకుని ఇక్కడి వారికి వ్యాపారం లేకుండా చేస్తున్నారని.హార్డ్వేర్ షాప్ లతోపాటు, టీ స్టాల్, బేకరీలు, సమోసా బండ్లు, ఉడిపి హెూటల్, హెూల్ సేల్ కిరణం షాపులు, గర్వి దుకాణాలు తదితర షాపులు ఏర్పాటు చేసుకుని, ఇక్కడ నివసిస్తున్న నిరుద్యోగ యువతకు అవకాశాలు లేకుండా పోయాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇది ఇలాగనే కొనసాగితే నిజాం పరిపాలన లాగా, వారి షాప్ లలో పని చేయుటకు కూడా ఇక్కడి ప్రజలకు అవకాశాలు లేకుండా పోతాయని పలువురు ఆరోపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది నిరుద్యోగ వ్యవస్థ ఉన్నప్పటికీ ఒక టీ స్టాల్ పెట్టుకుందామంటే రాజస్థాన్ టీలు ఉన్నాయని అంటున్నారు. ఇక్కడే వారి స్థిరాస్తులు కూడా కొనుగోలు చేసి వారు ఇక్కడి ప్రజలకు వ్యాపారం లేకుండా చేస్తున్నారని



అంటున్నారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజస్థానీలు,మార్వాడీలు ల ఆగడాలను అరికట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, కూన మహేందర్, పెంటమల్ల శ్రీను , వర్తక వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ అలుపెరుగని కృషి

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగ

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషిచేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఖమ్మం ఎక్స్ రోడ్డులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా దక్షిణ తెలంగాణ ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చింత బాబు మాదిగ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లెటి లక్ష్మణ్,కనుకు జానయ్య చింత సైదులు, ఏర్పుల నవీన, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్ నగర్: పట్టణంలోనే మెయిన్ రోడ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మీసాల శరత్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి బాబురావు మాజీ జెడ్పిటిసి గళ్ళ వెంకటేశ్వర్లు శ్రావణ్ కుమార్ బెంజిమెన్ పున్నయ్య లక్ష్మీనరసయ్య మంద వెంకటేశ్వర్లు బయ్యార రవీంద్ర నాగరాజు తదితరులు పాల్గొన్నారు

జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో..

టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎస్కే సైదా ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి జర్నలిస్టులు నివాళులర్పించారు ఎస్కే సైదా మాట్లాడుతూ ఆర్థిక వేత్తగా రాజకీయ సామాజికవేత్తగా బిఆర్ అంబేద్కర్ దేశంలో బడుగు బలహీన వర్గాలకు కోసం చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నవాబు జాని బయ్యారపు రవీంద్ర నందిగామ నాగేందర్ కొత్తపల్లి మధు నాగేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు

తిరుమలగిరి: భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా మాల మహానాడు సూర్యాపేట జిల్లా కో కన్వీనర్ గంట యాకూబ్ శుక్రవారం తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మాల మహానాడు మండల అధ్యక్షులు గంట సందీప్, ఉపాధ్యక్షులు పెరుమళ్ళ జానీ, తిరుమలగిరి మున్సిపల్ అధ్యక్షులు గంట లక్ష్మణ్, తిరుమలగిరి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కందుకూరి విష్ణు, గడ్డి దిలీప్, భాస్కర్, నవీన్ కుమార్, దావీద్,జాన్ నరసయ్య, పగిడిమర్రి పురుషోత్తం, రంజిత్,జోసఫ్, ప్రకాష్, పిల్లి సందీప్, ప్రశాంత్ పాల్గొన్నారు.

చింతలపాలెం: సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చింతిరాల రవి, గ్రామ కార్యదర్శి దొంగల అంకరాజు, సిపిఐ నాయకులు జియాలుద్దీన్, భాషా, గోనే అంకయ్య, భీమిశెట్టి సత్యం, తోకల సైదులు, ఉస్తేలా కొండారెడ్డి, శ్రీనివాసరెడ్డీ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు..

పెన్‌పహాడ్: అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు వగ్గు దేవయ్య అన్నారు. మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి మీసాల సోమయ్య, గ్రామశాఖ అధ్యక్షులు మీసాల ఇంద్రయ్య, ప్రధాన కార్యదర్శి మీసాల వెంకన్న, గ్రామపెద్దలు చినరాములు, కొండ జానకిరాములు, మేడి నాగయ్య, మీసాల లింగయ్య, అంకపక శ్రీను, మచ్చ రామచంద్రు, ఆనంద్ బాబు, ఎమ్మార్పీఎస్ యువకులు మామిడి నాగరాజు, మామిడి తరుణ్, కొండలు, మీసాల నాగయ్య, సైదులు, మీసాల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: సామాజిక విప్లవకారుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి.కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు అర్పించారు ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం. ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఎఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కూనుకుంట్ల సైదులు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్, పిడిఎస్‌యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మున్నా అశోక్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు పచ్చిపాల లింగయ్య,పులుసు రవి,గడ్డం శ్రీను,కూసు ఉప్పలయ్య,సత్తయ్య,నాగయ్య పాల్గొన్నారు.

మఠంపల్లి: మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి శుక్రవారం తెలంగాణ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కాటిపల్లి మల్లేష్,రావూరి విజయభాస్కర్,ఆరాల సైదులు, కాంపాటి సందీప్,కొమ్ము ఇమాన్యుల్, ఆరాల నాగరాజు,మట్టయ్య, వీరస్వామి,ఆరాల అంజి,పల్లె పొంగు రాధాకృష్ణ,జయరాజు తదితరులు పాల్గొన్నారు.

కోదాడ టౌన్: అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్యలు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి. శ్రీను, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,కౌన్సిలర్లు గంధం. యాదగిరి, షాబుద్దీన్,కోటిరెడ్డి, సుశీల రాజు, పెండెం వెంకటేశ్వర్లు, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, మదర్,నిరంజన్ రెడ్డి, సుబ్బారావు, బాల్ రెడ్డి, ధన మూర్తి, పిడతల శ్రీను, గుండె పంగు రమేష్, పాలూరి సత్యనారాయణ,డేగా శ్రీధర్, బాగ్దాద్, దాదావలి,సైది బాబు, దావాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో..

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతిని పునస్కరించుకొని స్థానిక కోదాడ పట్టణం మసీద్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నియోజకవర్గ ఇన్చార్జి, జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎమ్మెస్పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ కొండపల్లి ఆంజనేయులు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు మాదిగలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పిడమర్తి చిన్న వెంకట్రావు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కుడుముల శ్రీను సిపిఐ పట్టణ అధ్యక్షులు ఎస్కే లత్తుబాయ్, ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు బాణాల వెంకన్న , కుడుముల వెంకట్ , రాయల గోపి, యాతాకుల రంజిత్, మాతంగి శ్రీను, పంది శ్రీను, మంద వీరయ్య, వడేగర్ ఈశ్వర్, బీసీ నాయకులు ఉప్పు వెంకటేశ్వర్లు, పేరుమాళ్ళ ప్రవీణ్, దాసరి హరి, ఏపూరి సాయి తేజ పాల్గొన్నారు.

మోతె: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో భారత రాజ్యాంగం నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంఘమిత్ర ఎంపీడీవో ఆంజనేయులు ఆర్లెలు మన్సురల్లి నిర్మల పాల్గొన్నారు.

బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా రమేశ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలిండియా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా తూర్పు రమేశ్‌ను నియమిస్తూ, ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆ సంఘం ఆలిండియా అధ్యక్షుడు కొత్త విజయ్ భాస్కర్ శుక్రవారం నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా రమేశ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత నాకు అప్పగించిన ఆలిండియా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ సంఘంసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నీతి, నిజాయతీగా పని చేస్తానని తెలిపారు. నియామకంపట్ల యాదాద్రి భువనగిరి జిల్లా సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా కార్యదర్శి విశ్వనాథంగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

గోశాల కూల్చివేతపై ఫిర్యాదు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం బహదూర్‌పేట గ్రామంలోని శ్రీ సారబుడ్ల సావిత్రమ్మ లక్ష్మారెడ్డి గోశాలపై కుళ్ళ నర్సింహులు మరో వంద మంది కిరాయి మనుషులతో జేసీబీలతో గోశాలపై దాడి చేసి పూర్తిగా ధ్వంసం చేశారని ఆరోపిస్తూ మండల కేంద్రంలో శుక్రవారం ఎస్ఐ రజనీకర్‌కు బాధితుడు జంపాల దశరథ ఫిర్యాదు చేశారు. గోశాల షెడ్డు, గో ఉత్పత్తుల కేంద్రం షాపు, గోవుల దాణాషెడ్డు. గోమాతల షెడ్డు, 200 గోవుల ఎండు గడ్డి పూర్తిగా దాడి చేసి పూర్తగా ధ్వంసం చేశారన్నారు. నిలువ నీడ లేకుండా చేసి రూ.10లక్షల ఆస్తి నష్టం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కందులశంకర్,జంపాల దశరథ, దయ్యాల సంపత్, జంపాల దశరథ, ఉప్పల బీరప్ప, చెక్క శేఖర్, పత్తి వెంకటేష్, వస్పర్ స్వామి, కమ్మపల్లికుమార్, ప్రశాంత్ పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశంలో మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని ఎన్నారం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ మెట్టు మహేందర్‌రెడ్డి శుక్రవారం నిర్వహించిన నూతన గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, నాయకులు బొక్కమాధవరెడ్డి, మెట్టు శ్రీనివాసరెడ్డి, పల్సం భిక్షం, యాదయ్యనర్సింహ పాల్గొన్నారు.

పేద కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామంలో ఇటీవల మాలోతువెంకటి అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి డీసీసీ ఎస్టీ సెల్ చైర్మెన్ రాంజీనాయక్ 50 కిలోల బియ్యం సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మాలోతు విఠల్‌నాయక్,ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి రవీందర్‌చౌహన్, ఎస్టీసెల్ మండలమాజీ అధ్యక్షులు చందునాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ మండలఅధ్యక్షులు శ్రీకాంత్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ప్రారంభం కానున్న శ్రీ పర్రే మైసమ్మ కల్యాణమహోత్సవం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో కొలనుపాక రోడ్డు శ్రీ పర్రే మైసమ్మ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా శనివారం నుండి ప్రాణ ప్రతిష్ఠ, అమ్మవారి కల్యాణమహోత్సవ వేడుకలు పంబాల పంతులు బాల నరసింహ,రాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించనున్నారు. రోధినామ సంవత్సర మార్గ మాస, తిథి ,షష్టి, డిసెంబర్ 7వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు పూజలు చేయడం,సాయంత్రం 6:30 నిమిషాలకు జలాలు అమ్మవారి జలాబి వాసం,దాన్యాబివాసం పుష్పాదివాసం, పుష్పబి వాసం జరుపుతు, 9:30 గంటలకు పర మైసమ్మ కథ జరుపుతూ అమ్మవారి మహిళలు తీయడం తీయబడతాయి. ఎనిమిదో తేదీ ఆదివారం తెల్లవారుజామున 3:40 నిమిషాలకు బర్రె మైసమ్మ కళ్యాణం భక్తుల సమక్షంలో నిర్వహిస్తారు. ఉదయం 8:30 గంటలకు అమ్మవారికి నాగవెల్లి పెద్దపట్నం వేస్తారు. ఆ భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి బలిచ్చి బలి ఇచ్చి గుమ్మడికాయలు కొట్టి , గావు పట్టి పండగ నిర్వహిస్తారు. అనంతరం పరమైసమ్మ పండుగ ముగుస్తుంది. ఆలయ కమిటీసభ్యులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలకేంద్రానికి చెందిన బి.ఉమామహేశ్వరి, జి.నరసింహలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే వేముల వీరేశం లబ్దిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, జినుకల ప్రభాకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జమీరోద్దీన్, నాయకులు ఎండి అక్రమ్, కోట సుధాకర్, గొలుసుల ప్రసాద్, కొమ్మ శేఖర్, గురుకుశివ, మోటే రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నాగారం యాదమ్మ కుటుంబానికి సాయం

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని బేగంపేట గ్రామంలో నాగారం యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వారి కుటుంబానికి శుక్రవారం సహాయంగా 50 కిలోల బియ్యం మంత్రాల సుమన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది మహేష్, చిగుర్ల గణేష్, పీర్లపల్లి బాలరాజు, నాగారం బలరాం, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

10న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-భువనగిరి

వికలాంగుల పెన్షన్ పెంపు కోసం ఈనెల 10న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎన్‌పీఆర్డీ జిల్లా అధ్యక్షులు సుర్పంగ ప్రకాశ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆ సంఘం భువనగిరి ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు వికలాంగుల పెన్షన్ రూ.6000కు పెంచుతామని చెప్పి ఏడాది కావొస్తున్నా పెంచకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లిస్వామి, జిల్లా కోశాధికారి కొత్త లలిత, జిల్లా కమిటీ సభ్యులు కీసర వెంకటరెడ్డి, భువనగిరి మండల అధ్యక్షులు కేతావత్ మురళి, నాయకులు శ్రీహరి పోశయ్య పాల్గొన్నారు.

కళాకారులచే ప్రజాపాలన కళాయాత్ర

నవతెలంగాణ-అడ్డగూడూరు

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు 20 24 లో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు, డీపీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారులచే ప్రజా పాలన కళాయాత్ర చేపట్టారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి, గృహ జ్యోతి, రాజీవ్‌ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ,పలు అభివృద్ధి సంక్షేమపథకాలపై జిల్లాలో అడ్డగూడూరు మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం తమ ఆటపాటలతోని గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారులు, బోనాలు నరేందర్, మైసొల్ల సురేష్, యాటసంధ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్పందించాలి

నవతెలంగాణ-భువనగిరి

ప్రజలందరికి విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇండ్లు ఇచ్చే విషయంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్పందించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్ అన్నారు. ధర్మ సమాజ్ పార్టీ ,విద్యవైద్యం,ఉపాధి సాధన జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు రెండవరోజు కొనసాగాయి. బీజీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కొత్త నర్సింహా స్వామి, సాయిని యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్ మాట్లాడుతూ ప్రజలందరికి విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇండ్లు ఇవ్వాలని కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రిప్రసెంటేషన్ అందజేశామన్నారుఈ దీక్షలకు సామాజికవేత్తలు బట్టు రాంచంద్రయ్య, కొడారి వెంకటేష్, కర్తల శ్రీను, బర్రె సుదర్శన్, రవివర్ధన్, మెడి కోటేష్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు రాజేష్ నాయక్, జిల్లా నాయకులు రాజు నాయక్, భాస్కర్‌నాయక్, సంతోష్‌నాయక్, శేఖర్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు లింగస్వామి మహారాజ్, మహేష్ మహారాజ్, శ్రీకాంత్ మహారాజ్, అశోక్ మహారాజ్, శాంతికుమార్‌మహారాజ్, నరేందర్ మహారాజ్, వేంకటేష్ మహారాజ్, రవిమహారాజ్, నవీన్ మహారాజ్, సూర్యచందర్ పాల్గొన్నారు.